

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028


ఐపీఎల్ గెలుపు ఉన్మాదం కర్నూలులో విధ్వంసం.. 18 మంది అరెస్ట్!



8లో


Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 153 పేజీలు - 04 వెల - 05/-

మంగళవారం 02-06-2026


## కడుపు మంటతోనే రాష్ట్రంలో వైసీపీ కుట్రలు

కూటమి వచ్చినప్పటి నుంచి రూ.65,887 కోట్ల మేర పెన్షన్ల పంపిణీ

- నంద్యాలలో వైఎస్ విగ్రహం ధ్వంసం చేసింది వైసీపీ కార్యకర్తే
- విద్వేషాలు రగిల్చేలా వైసీపీ వివాదాలు సృష్టిస్తోంది
- సంక్షేమంలో ప్రజా ప్రభుత్వానికి సాటి లేదు
- పీఎం సేతు ద్వారా ఏపీ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ
- విశాఖ రైల్వే జోన్ తో రాష్ట్ర ప్రజల కల సాకారం



మిగతా 2లో

తుని, జూన్ 01:లి కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సుపరిపాలనా యజ్ఞం చేస్తుంటే వైసీపీ నేతలు రాక్షసుల్లా ఆటంకం కలిగిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో విద్వేషాలు రగిల్చేందుకు అడుగడుగునా వైసీపీ కుట్రలకు, కుతంత్రాలకు పాల్పడుతోందని సీఎం అన్నారు. ఈ అంశాన్ని ప్రజలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన కొన్ని ఘటనల్ని ప్రస్తావిస్తూ వైసీపీ నేతల డ్రామాలను ఎండగట్టారు. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం చామవరంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రజా వేదిక సభకు హాజరై ప్రసంగించిన సీఎం వైసీపీ చేస్తున్న కుట్రలను ప్రజల ముందు ఉంచారు. ఆ పార్టీ నేతలు ఫ్రస్టేషన్ తో ప్రతీ అంశాన్నీ వివాదం చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."గత పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు రాత్రీ పగలు శ్రమిస్తున్నాం. వైసీపీ ఇంకా విధ్వంసాన్ని కొనసాగిస్తోంది. సుపరిపాలన చూసి ఓర్వలేక గొడ్డలి పార్టీ కుట్రలు కుతంత్రాలు చేస్తోంది. వివేకానంద రెడ్డిని హత్యచేసి తొలుత గుండెపోటు అన్నారు. గొడ్డలితో నరికి చంపి డ్రామాలు ఆడారు. ఒక్క ఛాన్స్ అని మోసం చేసి కోడికత్తి, గులకరాయి నాటకాలు వేశారు.

## నెల రోజుల్లోనే ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేలా కొత్త సాంకేతికత తీసుకువస్తాం

కొమురంభీమ్ జిల్లాలో సీఎం పర్యటన

- కొరారి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ గృహప్రవేశంలో పాల్గొన్న సీఎం
- రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి పైలాన్ ఆవిష్కరణ



నెల రోజుల్లోనే ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేలా కొత్త సాంకేతికతను తీసుకువస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కొమురంభీమ్ అసిఫాబాద్ జిల్లాలో ముఖ్యమంత్రి ఈరోజు పర్యటించారు. కోరారి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో పాల్గొన్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి పైలాన్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, అర్హులైన వారందరూ ఇళ్లను నిర్మించుకోవాలని అన్నారు. నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇళ్లను ఇచ్చినట్లు చెప్పారు.

మిగతాది 2లో

## పన్ను ఎగవేతదారులపై పవన్ ఉక్కుపాదం

- గ్రామ పంచాయతీల ఆర్థిక బలోపేతంపై పవన్ దృష్టి
- పరిశ్రమలు, కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీలు ఎందుకు పన్నులు చెల్లించడం లేదని ప్రశ్న
- పన్ను చెల్లించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం



గ్రామ పంచాయతీల ఆర్థిక బలోపేతం, క్షేత్రస్థాయిలో పన్నుల వసూళ్లను వేగవంతం చేయడంపై ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేక

మిగతాది 2లో

## తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం అసాధ్యం



- మతపరమైన విభజనపై బీజేపీ నిలబడి ఉందన్న కూనంనేని
- తెలంగాణలో జైత్రయాత్ర చేయబోతున్నామని ఆ పార్టీ నేతలు గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా

సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు బీజేపీపై ధ్వజమెత్తారు. ఆ పార్టీ మతపరమైన విభజన, మతం అనే సౌధంపై నిలబడి ఉందని తీవ్రంగా విమర్శించారు. హైదరాబాద్‌లోని మఖ్దూం భవన్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో బీజేపీ దండయాత్ర, జైత్రయాత్ర చేయబోతోందంటూ ఆ పార్టీ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని, అయితే ఇక్కడ వారు కొన్ని సీట్లు గెలవొచ్చేమో కానీ అధికారంలోకి రావడం మాత్రం అసాధ్యమని ఆయన స్పష్టం చేశారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, అందువల్ల సీపీఐ శ్రేణులు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.రాబోయే ఎన్నికల వ్యూహాన్ని ప్రకటిస్తూ, పొత్తులు ఉంటే కనీసం

మిగతాది 2లో

## ప్రపంచ పటంలో ఏపీ.. మా విజయం వెనుక మూడు కారణాలు

2028 నాటికి అమరావతి ప్రభుత్వ కోర్ నిర్మాణం పూర్తి చేస్తాం

- ముంబైలో బ్యాంక్ ఆఫ్ అమెరికా సదస్సులో పాల్గొన్న మంత్రి లోకేష్
- సమర్థ నాయకత్వం, వేగవంతమైన పాలనే ఏపీ ప్రగతికి కారణమన్న మంత్రి
- డేటా సెంటర్లపై అపోహలు వీడాలి.. ఏఐలో ఏపీని అగ్రస్థానంలో నిలుపుతాం
- మూడు ఆర్థిక ప్రాంతాల అభివృద్ధి.. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం



సమర్థవంతమైన నాయకత్వం, నిర్ణయాలు తీసుకోవడంలో వేగం వంటి అంశాలు ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పటంలో నిలబెట్టాయని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. బ్యాంక్ ఆఫ్ అమెరికా ఆధ్వర్యంలో ముంబైలో సోమవారం నిర్వహించిన '2026 ఇండియా కాన్ఫరెన్స్'లో ఆయన పాల్గొన్నారు. 'అభివృద్ధికి కొత్త సరిహద్దులు' అనే పేరుతో జరిగిన ఈ సదస్సులో భాగంగా "భారతదేశాన్ని భవిష్యత్తుకు సిద్ధం చేయడం - ఆంధ్రప్రదేశ్ అనుభవం" అనే అంశంపై నిర్వహించిన ఫైర్‌సైడ్

మిగతాది 2లో



## యూపీఐ మరో రికార్డు?


- మే నెలలో 23.20 బిలియన్లకు చేరిన యూపీఐ లావాదేవీలు
- రూ.30 లక్షల కోట్లకు చేరువైన లావాదేవీల మొత్తం విలువ
- గత ఏడాదితో పోలిస్తే 24 శాతం పెరిగిన లావాదేవీల సంఖ్య
- 8కి పైగా దేశాల్లో అందుబాటులోకి వచ్చిన యూపీఐ సేవలు

మిగతాది 2లో

## సీబీఎస్ఈ టెండర్లపై రాహుల్ ఆరోపణలు!

సీబీఎస్ఈ టెండర్లలో అవినీతి జరిగిందన్న రాహుల్

- ప్రైవేట్ సంస్థ కోసం టెండర్ రూల్స్ మార్చారని విమర్శ
- మొబైల్ ఫోన్లతో ఆన్సర్ షీట్లను స్కాన్ చేసినట్లు వెల్లడి
- పోర్టల్ హ్యాక్ చేసి లోపాలను బయటపెట్టిన ఎథికల్ హ్యాకర్
- విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్




మొబైల్ ఫోన్లతో ఆన్సర్ షీట్లను స్కాన్ చేసి దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేశారంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వం,

మిగతాది 2లో

## నీట్ రీ-టెస్ట్‌పై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు.. సీబీటీ పిటిషన్ తిరస్కరణ

ఈ దశలో మార్పులు చేయడం నిర్వహణాపరంగా కష్టమని కోర్టు వ్యాఖ్య




- నీట్ రీ-టెస్ట్‌ను కంప్యూటర్ విధానంలో నిర్వహించాలన్న పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు
- జూన్ 21న ఓఎంఆర్ పద్ధతిలోనే పరీక్ష యథాతథంగా జరుగుతుందని స్పష్టం

నీట్ (యూజీ) 2026 రీ-టెస్టును కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో నిర్వహించాలని దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం తిరస్కరించింది. దీంతో, ముందుగా నిర్ణయించిన ప్రకారం జూన్ 21న ఓఎంఆర్ విధానంలోనే ఈ పరీక్ష జరగనుంది. ఈ మేరకు ఆర్జేడీ ఎంపీ సుధాకర్ సింగ్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈ దశలో పరీక్షా విధానాన్ని మార్చడం వల్ల తీవ్రమైన నిర్వహణాపరమైన సవాళ్లు ఎదురవుతాయని కోర్టు అభిప్రాయపడింది. సమయాభావం, ఎన్టీఏపై ఉన్న ఒత్తిడిని పరిగణనలోకి తీసుకుని ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. "ఇలాంటి అభ్యర్థనలను గతంలోనే తిరస్కరించాం. ఈ అంశాన్ని వెకేషన్ తర్వాత జులైలో విచారిస్తాం" అని జస్టిస్ నరసింహ స్పష్టం చేశారు.మే 3న జరిగిన నీట్ (యూజీ) 2026 పరీక్షలో పేపర్ లీక్ ఆరోపణలు

మిగతాది 2లో

## పశ్చిమాసియాలో శాంతికి 'భారత్' ఒక్కటే మార్గం

- పశ్చిమాసియా స్థిరత్వంలో భారత్‌ది కీలక పాత్రన్న ఇజ్రాయెల్ రాయబారి
- భారత్ ఆర్థిక వృద్ధి ద్వారా ఈ ప్రాంతానికి ట్రిలియన్ డాలర్ల లబ్ధి
- భారతీయుల్లో ఇజ్రాయెల్ పట్ల 'క్రేజీ లవ్' ఉందన్న ప్రధాని నెతన్యాహు



భౌగోళిక ఉద్రిక్తతలు, ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో పశ్చిమాసియా ప్రాంతంలో శాంతి భద్రతలను నెలకొల్పడానికి భారతదేశం అత్యంత కీలకమైన పాత్ర పోషించాల్సి ఉందని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజర్ అభిప్రాయపడ్డారు. వేగంగా ఎదుగుతున్న ఆర్థిక శక్తిగా, బలమైన వాణిజ్య భాగస్వామిగా భారత్ ఈ ప్రాంత ముఖచిత్రాన్ని మార్చేయగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ట్రిలియన్ డాలర్ల వ్యాపారానికి వేదిక ప్రపంచంలోని అన్ని ప్రధాన వాణిజ్య కూటములతో భారత్ చారిత్రాత్మక ఒప్పందాలను కుదుర్చుకుందని రూవెన్ అజర్ గుర్తుచేశారు. "పశ్చిమాసియా ప్రాంతంలో శాంతిని నెలకొల్పి, తీవ్రవాద శక్తులను అణచివేయగలిగితే.. భారత్ ద్వారా వచ్చే ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు, వస్తు రవాణా వల్ల ఇక్కడి దేశాలన్నీ

మిగతాది 2లో

# యూపీఐ మరో రికార్డు



భారత్‌లో డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ తన వృద్ధిని బలంగా కొనసాగిస్తోంది. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా జరిగే లావాదేవీలు మే నెలలో మరోసారి సరికొత్త రికార్డులను సృష్టించాయి. ఈ నెలలో లావాదేవీల సంఖ్య (వాల్యూమ్) 23.20 బిలియన్లకు చేరగా, వాటి విలువ దాదాపు రూ.30 లక్షల కోట్ల మార్కును తాకింది. ఈ వివరాలను నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) సోమవారం విడుదల చేసిన గణాంకాలు వెల్లడించాయి. ఎన్‌పీసీఐ డేటా ప్రకారం.. మే నెలలో యూపీఐ ద్వారా మొత్తం రూ.29.90 లక్షల కోట్ల విలువైన లావాదేవీలు జరిగాయి. గత ఏడాది ఇదే సమయంతో పోలిస్తే లావాదేవీల సంఖ్య 24 శాతం పెరగ్గా, వాటి విలువ 19 శాతం వృద్ధి చెందింది. మే నెలలో సగటున రోజుకు సుమారు 748 మిలియన్ల లావాదేవీలు జరిగాయని, వాటి సగటు విలువ రోజుకు సుమారు రూ.96,465 కోట్లుగా ఉందని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఏప్రిల్ నెలతో పోల్చినా లావాదేవీల సంఖ్యలో 3.8 శాతం, విలువలో 3 శాతం పెరుగుదల కనిపించింది. గత ఏప్రిల్ నెలలో కూడా డిజిటల్ చెల్లింపులు 25 శాతం వార్షిక వృద్ధిని నమోదు చేస్తూ 22.35 బిలియన్ల లావాదేవీలను నమోదు చేశాయి. వాటి విలువ రూ.29.03 లక్షల కోట్లుగా ఉంది. యూపీఐతో పాటు, ఇతర డిజిటల్ చెల్లింపులైన ఇమ్మీడియట్ పేమెంట్ సర్వీస్ (ఐఎంపీఎస్) ద్వారా మే నెలలో 358 మిలియన్ల లావాదేవీలు, ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ (ఏఈపీఎస్) ద్వారా 88 మిలియన్ల లావాదేవీలు జరిగాయి.

### ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న యూపీఐ

కేవలం దేశంలోనే కాకుండా, యూపీఐ సేవలు అంతర్జాతీయంగా కూడా విస్తరిస్తున్నాయి. యూఏఈ, సింగపూర్, భూటాన్, నేపాల్, శ్రీలంక, ఫ్రాన్స్, మారిషస్, ఖతార్‌తో సహా 8కి పైగా దేశాల్లో ప్రస్తుతం యూపీఐ అందుబాటులో ఉంది. దీంతో డిజిటల్ చెల్లింపుల రంగంలో భారత్ ప్రపంచానికి నాయకత్వం వహిస్తోంది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, గత దశాబ్ద కాలంలో యూపీఐ లావాదేవీల సంఖ్యలో ఏకంగా 12,000 రెట్ల అసాధారణ వృద్ధి నమోదైంది. 2016-17 ఆర్థిక సంవత్సరంలో కేవలం 2 కోట్లుగా ఉన్న లావాదేవీలు, 2025-26 ఆర్థిక సంవత్సరానికి 24,162 కోట్లకు పైగా పెరగడం విశేషం.

# సీబీఎస్ఈ టెండర్లపై రాహుల్ ఆరోపణలు

మొబైల్ ఫోన్లతో ఆన్సర్ షీట్లను స్కాన్ చేసి దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేశారంటూ కాంగ్రెస్ ఎంపీ



రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వం, సీబీఎస్ఈ బోర్డుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 12వ తరగతి డిజిటల్ మూల్యాంకన ప్రక్రియ టెండర్లలో భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు. ఓ ప్రైవేట్ సంస్థకు లబ్ధి చేకూర్చేందుకు నిబంధనలను తుంగలో తొక్కడం వల్లే విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని ధ్వజమెత్తారు.

### ఒక్క కంపెనీ కోసం?

ఈ వివాదంపై పరిశోధన చేసిన విద్యార్థి సార్థక్ సిద్ధాంత్ నివేదికను రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. "మే 2025లో విడుదల చేసిన సీబీఎస్ఈ టెండర్ నిబంధనల ప్రకారం.. ఆన్సర్ షీట్లను ఆటోమేటిక్ రోబోటిక్ స్కానర్లతో కనీసం 300 డీపీఐ స్పష్టతతో స్కాన్ చేయాలి. కానీ ఆగస్టులో మళ్లీ విడుదల చేసిన టెండర్‌లో ఈ రూల్స్ అన్నింటినీ గుట్టుచప్పుడు కాకుండా తొలగించారు" అని రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా ఆరోపించారు. 'కోఎస్ట్ ఎడ్యూటెక్' అనే ఒకే ఒక్క ప్రైవేట్ కంపెనీకి ఈ కాంట్రాక్ట్ కట్టబెట్టడానికే నిబంధనలను మార్చారని ఆరోపించారు.

### మొబైల్ ఫోన్లతో స్కాన్

టెండర్ మార్పుల వల్ల స్కాన్ల క్వాలిటీని 200 డీపీఐకి తగ్గించారని చివరికి సదరు సంస్థ ఆన్సర్ షీట్లను ప్రొఫెషనల్ స్కానర్లతో కాకుండా మొబైల్ ఫోన్లతో స్కాన్ చేసిందని రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. ఫలితంగా ఆన్‌లైన్ పోర్టల్‌లో పేజీలు సరిగ్గా కనిపించకపోవడం, బ్లర్‌గా మారడం, కొన్ని పేజీలు పూర్తిగా మాయమవడం వంటి దారుణాలు జరిగాయన్నారు. ఇవన్నీ పొరపాట్లు కావని, ఒక వెండర్‌కు లాభం చేకూర్చడం కోసం చేసిన పక్కా ప్లాన్ అని, ఇది ముమ్మాటికీ పెద్ద మోసమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ప్రధాని మౌనంపై విమర్శలు

దాదాపు 18.5 లక్షల మంది విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేసిన ఈ భారీ స్కామ్‌పై ప్రధానమంత్రి మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని రాహుల్ ప్రశ్నించారు. ఈ ఘోర వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఎథికల్ హ్యాకర్ బయటపెట్టిన లోపాలు

మరోవైపు 19 ఏళ్ల ఎథికల్ హ్యాకర్ నిసర్గ అధికారి కూడా ఈ డిజిటల్ మూల్యాంకన పోర్టల్‌లోని భద్రతా లోపాలను స్క్రీన్ షాట్లతో సహా బయటపెట్టారు. ఇంటర్నెట్ ఉన్న ఎవరైనా విద్యార్థుల ఆన్సర్ షీట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని నిరూపించారు. అలాగే స్కాన్ చేసిన పేజీలపై మొబైల్ ఫోన్ల నీడలు, మడతలు స్పష్టంగా కనిపిస్తున్నాయని సార్థక్ సిద్ధాంత్ కూడా ఆధారాలను బయటపెట్టారు. ప్రొఫెషనల్ స్కానర్లు వాడితే ఇలాంటి నీడలు రావడం అసాధ్యమని బోర్డును ప్రశ్నించారు.

# ప్రపంచ పటంలో ఏపీ.. మా విజయం వెనుక మూడు కారణాలు

'అభివృద్ధికి కొత్త సరిహద్దులు' అనే పేరుతో జరిగిన ఈ సదస్సులో భాగంగా "భారతదేశాన్ని భవిష్యత్తుకు సిద్ధం చేయడం - ఆంధ్రప్రదేశ్ అనుభవం" అనే అంశంపై నిర్వహించిన ఫైర్‌సైడ్ చాట్‌లో లోకేష్ ప్రసంగించారు. కంట్రీ ఎగ్జిక్యూటివ్ విక్రమ్ సాహు సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో లోకేష్, రాష్ట్ర ప్రగతి ప్రస్థానాన్ని, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు.

### ప్రగతికి మూడు మూలస్తంభాలు

ఆంధ్రప్రదేశ్ ప్రగతికి ప్రధానంగా మూడు కారణాలు ఉన్నాయని లోకేష్ వివరించారు. "మొదటిది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సమర్థ నాయకత్వం. నగరాలను నిర్మించడంలో, పారిశ్రామిక ఎకోసిస్టమ్‌లను అభివృద్ధి చేయడంలో ఆయనకు ఆయనే సాటి. ఒకప్పుడు సైబరాబాద్‌తో నిరూపించిన ఆయన, ఇప్పుడు అదే దార్శనికతతో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు" అని పేర్కొన్నారు.
రెండోది, 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అని తెలిపారు. "విశాఖకు గూగుల్ ఏఐ డేటా సెంటర్‌ను తీసుకువచ్చాం. గ్రీన్ స్టీల్ రంగంలో దేశంలోనే అతిపెద్ద ఎఫ్‌డీఐలలో ఒకటైన ఆర్సెలార్ మిట్టల్ ప్రాజెక్టును కేవలం 17 నెలల్లోనే ప్రారంభించగలిగాం. ఈ వేగమే మమ్మల్ని ఇతర రాష్ట్రాల కంటే భిన్నంగా నిలుపుతోంది" అని అన్నారు.
ఇక మూడోది, రాష్ట్రంలో 'డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్' ఉండటమని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితో పెట్టుబడులను విజయవంతంగా ఆకర్షిస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ అని ఆయన స్పష్టం చేశారు.

### ఏఐ, డేటా సెంటర్లే భవిష్యత్తు

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలపడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని లోకేష్ తెలిపారు. "రాష్ట్రవ్యాప్తంగా 6.5 గిగావాట్ల సామర్థ్యంతో మల్టీ గిగావాట్ డిజిటల్ హబ్‌ను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందులో భాగంగానే కేవలం 13 నెలల్లోనే గూగుల్ డేటా సెంటర్‌ను ఏపీకి తీసుకువచ్చాం. పాలసీ రూపకల్పన, కేబుల్ ల్యాండింగ్ స్టేషన్, భూమి గుర్తింపు వంటి అంశాల్లో సమష్టిగా పనిచేయడం వల్లే ఇది సాధ్యమైంది" అని వివరించారు. డేటా సెంటర్ల ద్వారా కేవలం ఆర్థిక వృద్ధే కాకుండా, పవర్ ఎలక్ట్రానిక్స్, ఎయిర్ కండిషనింగ్ వంటి అనుబంధ పరిశ్రమలు కూడా వస్తాయని, తద్వారా ఉద్యోగ కల్పన పెరుగుతుందని అన్నారు.

### డేటా సెంటర్లపై అపోహలు వద్దు

డేటా సెంటర్లపై ప్రజల్లో ఉన్న భయాలను, అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందని లోకేష్ అభిప్రాయపడ్డారు. "కొందరు డేటా సెంటర్లు మంచివంటే, మరికొందరు చెడ్డవంటారు. వాస్తవాలను గణాంకాలతో వివరించాలి. ఉదాహరణకు, ప్రతి ఏటా గోదావరి నుంచి దాదాపు 3 వేల టీఎంసీల నీరు సముద్రంలో వృథాగా కలిసిపోతోంది. మనం నిర్మించాలనుకుంటున్న 6.5 గిగావాట్ల డేటా సెంటర్లకు అవసరమయ్యేది కేవలం ఒక్క టీఎంసీ నీరు మాత్రమే. ఒక గిగావాట్ థర్మల్ పవర్ ప్లాంట్, ఒక గిగావాట్ డేటా సెంటర్ కంటే 7 రెట్లు ఎక్కువ నీటిని వినియోగిస్తుంది. కానీ చర్చంతా డేటా సెంటర్ల గురించే జరుగుతోంది. ఈ విషయాలను యువతకు వివరించి, వారిలో ధైర్యం నింపాలి" అని అన్నారు.

### యువతకు నైపుణ్యం, ఉపాధి కల్పనే లక్ష్యం

ఏఐ వల్ల కొన్ని ఉద్యోగాలు మారతాయే తప్ప, ఉపాధి అవకాశాలు తగ్గవని లోకేష్ భరోసా ఇచ్చారు. "ఉద్యోగాలు వెతుక్కునే యువతను కాకుండా, ఉద్యోగాలు సృష్టించే యువతను తయారు చేయడమే మా లక్ష్యం. అందుకే సీఎం చంద్రబాబు నాకు విద్య, ఐటీ శాఖలను కలిపి అప్పగించారు. ఏఐ, మెషిన్ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్ వంటి ఆధునిక సాంకేతికతలకు అనుగుణంగా మన పాఠ్య ప్రణాళికను మారుస్తున్నాం" అని వివరించారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు.

### ప్రపంచస్థాయి నగరంగా అమరావతి

చంద్రబాబు ఒకప్పుడు సైబరాబాద్‌ను నిర్మిస్తే, ఇప్పుడు అమరావతిని నిర్మిస్తున్నారని లోకేష్ అన్నారు. "రైతుల నుంచి 33 వేల ఎకరాల భూమిని సేకరించి, పూర్తిస్థాయి గ్రీన్‌ఫీల్డ్ నగరాన్ని నిర్మిస్తున్నాం. 2019లో ప్రభుత్వం మారడంతో పనులు నెమ్మదించినా, ఇప్పుడు మళ్లీ వేగం పుంజుకున్నాయి. 2028 నాటికి ప్రభుత్వ కోర్ సిద్ధమై దేశానికి అంకితం చేస్తాం. ఇప్పటికే విట్, ఎస్ఆర్ఎం వంటి సంస్థలు అక్కడ ఉన్నాయి. బిట్స్ పిలానీ తమ క్వాంటం క్యాంపస్‌ను అమరావతిలోనే నిర్మిస్తోంది. ఇది దేశంలోనే ఒక ప్రపంచ స్థాయి నగర నిర్మాణానికి జరుగుతున్న అద్భుత ప్రయత్నం," అని లోకేష్ తన ప్రసంగాన్ని ముగించారు. రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉన్నప్పుడే దేశం గెలుస్తుందని, ఆశించిన మార్పు కోసం యువత రాజకీయాల్లోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# పశ్చిమాసియాలో శాంతికి 'భారత్' ఒక్కటే మార్గం: ఇజ్రాయెల్

దేశాలన్నీ అద్భుతమైన సంపదను, శ్రేయస్సును అనుభవిస్తాయి. అందుకే ఈ ప్రాంత స్థిరత్వంలో ఢిల్లీ పాత్ర ఎంతో కీలకం" అని ఆయన పేర్కొన్నారు. భారతీయుల్లో ఇజ్రాయెల్‌పై 'క్రేజీ లవ్' ఇదే సమయంలో ఇరు దేశాల మధ్య ఉన్న బలమైన దౌత్య బంధాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచవ్యాప్తంగా ఇజ్రాయెల్‌పై విమర్శలు వస్తున్నప్పటికీ.. భారత్ నుంచి మాత్రం తమకు అచంచలమైన ప్రజా మద్దతు లభిస్తోందని చెప్పారు. "భారత్‌లో ఇజ్రాయెల్ పట్ల ఒక అద్భుతమైన క్రేజీ లవ్ ఉంది. ప్రపంచంలో మరే దేశం నుంచి లేనంత మంది ఫాలోవర్లు నాకు ఒక్క భారతదేశం నుంచే ఉన్నారు" అని నెతన్యాహు సంతోషం వ్యక్తం చేశారు.

# నీట్ రీ-టెస్ట్‌పై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు.. సీబీటీ పిటిషన్ తిరస్కరణ

మే 3న జరిగిన నీట్ (యూజీ) 2026 పరీక్షలో పేపర్ లీక్ ఆరోపణలు రావడంతో దాన్ని రద్దు చేసిన విషయం తెలిసిందే. వాట్సాప్‌లో సర్క్యులేట్ అయిన 'గెస్ పేపర్'లోని సుమారు 120 ప్రశ్నలు అసలు ప్రశ్నపత్రంతో సరిపోలడంతో ఈ వ్యవహారంపై సీబీఐ విచారణ జరుగుతోంది. 22 లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పరీక్షను మళ్లీ నిర్వహించాలని నిర్ణయించారు. జూన్ 21న జరిగే రీ-టెస్ట్ కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) బహుళస్థాయి అథెంటికేషన్, పటిష్ఠ నిఘా వంటి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. మరోవైపు, నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు 2027 నుంచి నీట్ (యూజీ)ని సీబీటీ విధానంలో నిర్వహించేందుకు కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖతో సంప్రదింపులు జరుపుతున్నట్టు ఎన్టీఏ కోర్టుకు తెలిపింది. సుప్రీంకోర్టు తాజా నిర్ణయంతో పరీక్ష విధానంపై విద్యార్థులకు స్పష్టత లభించింది.

# నెల రోజుల్లోనే ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేలా కొత్త సాంకేతికత తీసుకువస్తాం

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, అర్హులైన వారందరూ ఇళ్లను నిర్మించుకోవాలని అన్నారు. నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇళ్లను ఇచ్చినట్లు చెప్పారు. త్వరలో రాష్ట్రం మొత్తంలో ప్రారంభించే ఇళ్లకు ఆదివాసీ ప్రాంతం నుంచే లక్ష ఇళ్లను ప్రారంభిస్తామని అన్నారు.

# తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం అసాధ్యం

రాబోయే ఎన్నికల వ్యూహాన్ని ప్రకటిస్తూ, పొత్తులు ఉంటే కనీసం 5 స్థానాల్లో, లేనిపక్షంలో కనీసం 15 నియోజకవర్గాల్లో పోటీ చేసేలా పార్టీ సన్నద్ధం కావాలని కూనంనేని పేర్కొన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో బలమైన 40 నియోజకవర్గాలను గుర్తించామని, అక్కడ ఆగస్టు 6 నుంచి 15 వరకు ప్రత్యేక పాదయాత్రలు చేపడతామని వెల్లడించారు. ఈ యాత్రల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలతో పాటు స్థానిక సమస్యలను ప్రజల ముందుకు తీసుకెళ్తామన్నారు. అలాగే ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై జరుగుతున్న వేధింపులకు వ్యతిరేకంగా జూన్ 4న, ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై జూన్ 15న ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని, సెప్టెంబర్ 28న 'ఛలో ఢిల్లీ' కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు.

# పన్ను ఎగవేతదారులపై పవన్ ఉక్కుపాదం



పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారు. పంచాయతీలకు చెల్లించాల్సిన పన్నులను ఎగవేస్తున్న భారీ పరిశ్రమలు, ప్రైవేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ రంగాల నుంచి పేరుకుపోయిన పన్ను బకాయిలపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సామాన్య పౌరులు తమ పన్నులను క్రమబద్ధంగా చెల్లిస్తున్నప్పుడు.. పెద్ద పెద్ద పరిశ్రమలు, కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీలు తమ బాధ్యతలను ఎందుకు విస్మరిస్తున్నాయని ఆయన సూటిగా ప్రశ్నించారు. "సాధారణ ప్రజలు ఎంతో నిజాయతీగా పన్నులు కడుతున్నారు. మరి పరిశ్రమలు, ప్రైవేట్ విద్యాసంస్థలు పంచాయతీలకు చెల్లింపులు చేయడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నాయి? ఎందుకు ఎగవేస్తున్నాయి?" అని పవన్ నిలదీశారు. పన్నుల రికవరీ ప్రక్రియలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని ఉపముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. సదరు సంస్థల నుంచి పెండింగ్‌లో ఉన్న అన్ని పన్నులను పూర్తిగా రికవరీ చేయడానికి కఠినమైన విధానాన్ని అవలంబించాలని అధికారులను ఆదేశించారు. వసూళ్ల ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం పన్నులు చెల్లించని డిఫాల్టర్ పరిశ్రమలు, విద్యాసంస్థలపై తక్షణమే అవసరమైన చట్టపరమైన చర్యలను ప్రారంభించాలని ఉత్తర్వులు జారీ చేశారు.

# కడుపు మంటతోనే రాష్ట్రంలో వైసీపీ కుట్రలు

ఇటీవల జరిగిన కొన్ని ఘటనల్ని ప్రజలు తెలుసుకోవాలి. పాలన వైకుంఠపాళి కాకూడదన్నదే మా విజ్ఞప్తి. గత పాలకులు ఐదేళ్ల పాటు ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. కూటమి అధికారంలోకి వచ్చాకే 241 కోర్టు కేసులు పరిష్కరించాకే ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశాం. గతంలో జాబ్ క్యాలెండర్ అని చెప్పి ఎగ్గొట్టారు. మేం వచ్చాకే జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం. అత్యంత పటిష్టంగా టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టాం. కంప్యూటర్ సిస్టమ్ ద్వారా ఎంపిక ప్రక్రియ జరిగింది. 40 వేల ప్రశ్నలు, 25 రకాల ప్రశ్నాపత్రాలతో ఎక్కడా అక్రమాలు జరగకుండా భర్తీ ప్రక్రియ నిర్వహించాం. ఫ్రస్టేషన్ లో ఉన్న వైసీపీ దీనిని కూడా వివాదం చేసి రాజకీయ లబ్ధి పొందాలని ఆలోచన చేసింది. సమాజంలో అశాంతిని రేపాలని ప్రయత్నాలు జరిగాయి. జాగ్రత్తగా ఉండబట్టే గట్టిగా సమాధానం ఇవ్వగలిగాం. పరామర్శలకు వెళ్తూ సొంత కార్యకర్త సింగయ్యను కారు కింద తొక్కి చంపి పొదల్లోకి విసిరేసి పోయారు. కడపకు చెందిన ఓ పాస్టర్ ను పంపి హత్యాయత్నం అంటూ డ్రామాలు ఆడారు. దానిని మా పార్టీ పై నెట్టేందుకు ప్రయత్నించారు. పాస్టర్ ప్రవీణ్ మద్యం తాగి మోటారు సైకిల్ నడుపుతూ ప్రమాదంలో చనిపోతే దానిని కూడా మాకు అంటగట్టాలని ప్రయత్నాలు జరిగాయి. సీసీ కెమెరాల సాయంతో ఈ కుట్రలను బట్టబయలు చేయగలిగాం. తిరుమలలోని కౌస్తుభం గెస్ట్ హౌస్ దగ్గర సాక్షి మీడియా ప్రతినిధులే మద్యం బాటిళ్లను పారేసి అపవిత్రం చేసేందుకు ప్రయత్నం చేశారు. సాక్షాత్తూ కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని అప్రతిష్ట పాల్జేసేందుకు ప్రయత్నం చేసిన వారిని ఏమనాలి. వారిది వేరే మతం కావొచ్చు. దానికి మేం తప్పు పట్టటం లేదు. కానీ కుట్రలతో హిందూ దేవాలయాలపై దాడులు, అపవిత్రం చేసే కుట్రలు సరికాదని హెచ్చరిస్తున్నాను. కడపలో పెద్ద దస్తగిరిని వైసీపీ వారే ఆస్తుల వివాదంలో హత్యచేసి టీడీపీ వారిపై నెట్టేందుకు ప్రయత్నం చేశారు. నంద్యాలలో రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేసింది వైసీపీ కార్యకర్తే. వైసీపీ వాళ్లే ధ్వంసం చేశారు కాబట్టే సాక్షి పత్రికలో ఆ వార్తే రాయలేదు. కాకినాడలోనే వైసీపీ ఎమ్మెల్సీ దళితుడైన డ్రైవర్ ను చంపి డోర్ డెలివరీ చేశారు. కానీ వైసీపీ ఆ ఎమ్మెల్సీకి సన్మానాలు చేసింది. రాజకీయ పార్టీగా ఈ తప్పిదాలు సరిచేసుకోకుండా ఎదురుదాడి చేస్తున్నారు. కుట్రలు కుతంత్రాలకు పాల్పడుతున్నవారి ఆటలు సాగనీయం. "అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు

### ఆదర్శవంతమైన రాష్ట్రంగా ఏపీ

"పేదలకు విద్య, వైద్యంలో అత్యంత నాణ్యమైన సేవలు అందించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. విద్య కోసం పాఠశాలల్లో సంస్కరణలు తీసుకువచ్చాం. పాఠ్యాంశాలు మారుతున్నాయి. నాణ్యమైన విద్యను అందిస్తాం. ఖరీదైన వైద్యం కోసం అప్పులు చేయకుండా యూనివర్సల్ హెల్త్ పాలసీ కూడా తీసుకువస్తున్నాం. సంజీవని పేరిట వ్యక్తిగత ఆరోగ్యం కోసం డిజిటల్ హెల్త్ రికార్డులను రూపొందించి పర్యవేక్షిస్తాం. మెరుగైన జీవితాన్ని ప్రజలకు అందించేలా ప్రివెంటివ్, ప్రిడిక్టివ్, క్యూరేటివ్ విధానంలో సంజీవని అమలు చేస్తాం. రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేలా ప్రజా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఈ ఏడాది కూడా జూన్ లో యోగాంధ్ర కార్యక్రమాన్ని కూడా అమరావతిలో నిర్వహిస్తున్నాం. 14 రోజుల పాటు నిర్వహించే యోగాలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిస్తున్నాను. వ్యాయామం, యోగా, మెడిటేషన్ లాంటివి చేస్తే మన ఆరోగ్యాన్ని మనమే పరిరక్షించుకోవాలి. ఆంధ్రప్రదేశ్ ను ఆదర్శవంతమై రాష్ట్రంగా తీర్చిదిద్దేలా 2047 స్వర్ణాంధ్ర విజన్ రూపొందించాం. ప్రజలకు అందించే ప్రతీ పౌర సేవా సక్రమంగా, నాణ్యంగా అందించాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది. శ్రీకాకుళం నుంచి ఉమ్మడి తూర్పుగోదావరి వరకూ విశాఖ రీజియన్ గా పశ్చిమగోదావరి నుంచి ప్రకాశం వరకూ అమరావతి రీజియన్ గా తిరుపతి కేంద్రంగా రాయలసీమ రీజియన్ ను అభివృద్ధి చేస్తున్నాం. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం మనపై పడింది. ఈసారి ఎల్ నినో కారణంగా వర్షపాతం తగ్గే అవకాశం ఉంది. దీనికి మనం అంతా సన్నద్ధం కావాలి. సమర్థ నీటి నిర్వహణతో ముందుగానే కాలువలకు నీళ్లు ఇవ్వగలిగాం. 2027 గోదావరి పుష్కరాలను కూడా ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ ఏడాది జూలై లోగా పోలవరం ఎడమ కాలువ పూర్తి చేసి విశాఖ వరకూ నీరు తీసుకెళ్తాం. మత్స్యకార మహిళలకు సీవీడ్ ద్వారా అదనపు



ఆదాయం వచ్చేలా ప్రణాళికలు చేస్తున్నాం. మన మత్స్యకారులకు రూ.240 కోట్లతో 200 మెకనైజ్డ్ బోట్లు సబ్సిడీపై అందిస్తాం. అమినాబాద్ ఫిషింగ్ హార్బర్ కోసం రూ.80 కోట్లు మంజూరు చేసి పనులు పూర్తి చేస్తాం. అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు

# ఘనంగా పింఛన్ల పంపిణీ

**లబ్ధిదారులకు అండగా కూటమి ప్రభుత్వం**



కర్నూలు, పల్లె వెలుగు బ్యూరో:ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నెలవారీ పింఛన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం కల్లూరు మండల పరిధిలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు సచివాలయ సిబ్బంది, అధికారుల సమక్షంలో లబ్ధిదారులకు నేరుగా పింఛన్లు అందజేశారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పింఛన్లను పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సేవల పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం సామాజిక భద్రతకు పెద్దపీట వేస్తూ పింఛన్లను సకాలంలో అందజేస్తోందని నాయకులు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉలిందకొండ రవి (కల్లూరు అర్బన్-2 ప్రధాన కార్యదర్శి), రఘు (ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి), రాంమోహన్ రెడ్డి (జిల్లా కార్యదర్శి), దర్గా స్వామి తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి..
# అధికారులకు మంత్రి ఫరూక్ ఆదేశం.





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ప్రజా సమస్యల త్వరితగతిన పరిష్కారమే ధ్యేయంగా నంద్యాల నియోజకవర్గంలో 'ప్రజా దర్బార్' కార్యక్రమం నిర్వహించబడింది. ఈరోజు నంద్యాలలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సమస్యల పరిష్కార వేదికకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. క్యాంపు కార్యాలయానికి తరలివచ్చిన నియోజకవర్గ ప్రజలు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో మంత్రి ఫరూక్ స్వయంగా మాట్లాడారు. ప్రజల సమస్యలను, ఇబ్బందులను ఓపికగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించిన అర్జీలను (వినతి పత్రాలను) ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజా దర్బార్‌కు వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించకుండా, చట్టపరిధిలో ఉన్న సమస్యలను సత్వరమే మరియు గడువులోగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# 3 న దేవాలయ భూములు వేలం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 1: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పెద్దదేవలాపురం నారాయణపురం గ్రామాలలోని దేవాలయ భూములను ఈ నెల మూడున వేలంపాటలు నిర్వహించినట్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్ సోమవారం పేర్కొన్నారు. నారాయణపురం గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి సంబంధించి 73 సెంట్లు భూమి, శ్రీ నారాయణ స్వామి దేవస్థానమునకు సంబంధించిన 23.96 సెంట్ల భూమికి వేలం పాటలను నిర్వహిస్తామని తెలిపారు. పెద్దదేవరాపురం గ్రామంలోని వరదరాజ స్వామి, ఆంజనేయ లింగమయ్య స్వామి దేవస్థానములకు సంబంధించిన భూములకు వేలంపాటలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. వేలం పాటల్లో పాల్గొనదలచిన వారు వెయ్యి రూపాయల డిపార్ట్ ను చెల్లించి వేలం పాటల్లో పాల్గొనాలని పేర్కొన్నారు. దేవస్థానమునకు సంబంధించిన భూములను ఒక సంవత్సరమునకు అనగా 2026 - 2027 వరకు కౌలుకు వేసుకునేందుకుగాను వేలంపాటలు నిర్వహిస్తామని ఈవో నాగప్రసాద్ పేర్కొన్నారు. వేలంపాటలు నిర్వహించిన తర్వాత మొత్తం సొమ్మును అక్కడికి అక్కడే చెల్లించాల్సి ఉంటుందని, గతంలో వేలంపాటలు పాడి బకాయిలు ఉన్నవారు, వారి కుటుంబ సభ్యులు వేలం పాటల్లో పాల్గొనేందుకు అనర్హులని ఈవో నాగప్రసాద్ పేర్కొన్నారు.ం

# పోలీస్ ప్రజల సమస్యల పరిష్కార వేదిక
# కార్యక్రమానికి 101 ఫిర్యాదులు.

**ప్రత్యేక శ్రద్ధతో ఫిర్యాదులు పరిష్కరించండి.**




పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమను జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్ . యుగంధర్ బాబు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ గారు ఫిర్యాదిదారుల నుండి 101 ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యలను తెలియజేయడం కొరకు విచ్చేసిన ఫిర్యాదుదారులతో అడిషనల్ ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. చట్ట పరిధిలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మరియు నిర్ణీత గడువు లోపల సమస్యలను పరిష్కరించి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదుదారుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# లబ్ధిదారుల ముంగిటకే 'ఎన్టీఆర్ భరోసా'

**☛కర్నూలు జిల్లాలో ఈ నెల 2.34 లక్షల మందికి రూ.104.06 కోట్ల పెన్షన్ల పంపిణీ**

**☛తొలిరోజే 100 శాతం పంపిణీ పూర్తి కావాలి: కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశం**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జిల్లాలో అర్హులైన లబ్ధిదారుల ముంగిటకే వెళ్లి 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్లను అందజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. జూన్ మాసానికి గాను జిల్లా వ్యాప్తంగా 2,34,764 మంది లబ్ధిదారులకు రూ. 104.06 కోట్ల రూపాయల పెన్షన్లను పంపిణీ చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.(జూన్ 1) నగరంలోని దేవ నగర్ కాలనీలో కలెక్టర్ స్వయంగా పర్యటించి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లను అందజేశారు.

**లబ్ధిదారులతో ఆత్మీయ సంభాషణ**

దేవ నగర్ కాలనీలో నిర్మల, శివ శంకర్ లబ్ధిదారులకు వైకల్య పెన్షన్లు, ఆది లక్ష్మి, ఝాన్సీ రాణిలకు వితంతు పెన్షన్లు, అలాగే వెంకట రమణ రెడ్డికి వృద్ధాప్య పెన్షన్‌ను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో ఆత్మీయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఇంట్లో వారు ఎలా చూసుకుంటున్నారు? ఏమైనా సమస్యలు ఉన్నాయా? పెన్షన్ ప్రతి నెల సరైన సమయానికి అందుతుందా? అని ఆరా తీశారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ పెన్షన్ డబ్బులను దేనికి వినియోగిస్తున్నారని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.

కేసీ కెనాల్‌లోకి చెత్త వేయొద్దు: కలెక్టర్ అవగాహనఇదే సమయంలో పారిశుధ్యంపై కలెక్టర్ ప్రజలకు అవగాహన కల్పించారు. చెత్తను కేసీ కెనాల్‌లో పడేయకుండా, తడి చెత్త, పొడి చెత్తగా విడదీసి.. ఇళ్లకు వచ్చే పారిశుధ్య సిబ్బందికే అందించాలని కోరారు. కేసీ కెనాల్ వద్ద మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన చెత్తబుట్టలనే వినియోగించాలని, రోడ్లపైగానీ, కాలువల్లో గానీ చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**అధికారులకు ఆదేశాలు:**

పెన్షన్ల పంపిణీలో ఎలాంటి అలసత్వం వహించకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. తొలిరోజే 100 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి కావాలని, సాంకేతిక లేదా ఇతర కారణాల వల్ల ఒకటీ అరా మిగిలిపోతే, రెండో రోజుకల్లా వంద శాతం పంపిణీ పూర్తి చేయాలని డిఆర్డిఏ పిడిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ కొంకతి లక్ష్మీనారాయణ, స్థానిక సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నంద్యాలలో ఘనంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ.

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల టౌన్ 21 వ వార్డు ఇందిరానగర్ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీమతి శ్రీదేవి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ లబ్ధిదారులకు స్వయంగా ఇంటింటికి వెళ్లి పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం, ప్రతి నెలా ఒకటో తేదీనే లబ్ధిదారుల ఇళ్ల వద్దకు పింఛన్లు చేరుతున్నాయన్నారు . భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ఒకేసారి రూ. 4,000, 6,000, 10,000, 15,000 రూపాయలు పింఛన్ అందిస్తూ, వృద్ధులు, పేద ప్రజల ఆరోగ్యం, మందుల అవసరాలకు ఈ ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తుందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవాలనేదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని . అందుకే ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రతి వార్డు, ప్రతి గ్రామంలో తాము స్వయంగా భాగస్వామ్యం అవుతున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఇందిరానగర్ పరిధిలో రైల్వే లైన్ విస్తరణ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాల నివాస సమస్యలను మంత్రి ఫరూక్ పరిశీలించారు. రైల్వే లైన్ పక్కన ఉన్న పేద ప్రజల భద్రత, నివాస అవసరాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమస్యపై ఇప్పటికే సంబంధిత అధికారులను పిలిపించి మాట్లాడామని, అర్హులైన పేదలకు టిడ్కో ఇళ్ళు లేదా ప్రత్యామ్నాయ నివాస స్థలాలు (పట్టాలు) ఎక్కడ కేటాయించవచ్చో పరిశీలించి తగిన నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. నంద్యాలలో నివసిస్తున్న ప్రతి పేదవాడికి ఒక శాశ్వతమైన ఇల్లు ఉండాలనేదే తమ ప్రభుత్వ నిబద్ధత అని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ వాకా శివశంకర్ యాదవ్, 21వ వార్డ్ టీడీపీ నాయకులు జయప్రకాష్ , తిమ్మయ్య, వెంకటసుబ్బయ్య, పుష్పరాజ్, కే సుబ్బయ్య ,ఈ సుధాకర్ ,జి వెంకటేశ్వర్లు, కే శ్రీనివాసులు, జి మధు మోహన్ రెడ్డి , రాము రాయల్ , భూపాల్ , సాల్మన్, దీపక్ , చెన్నమ్మ , శ్రావణి, నిరంజన్, జేయుసేనయ్య, రామస్వామి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, శ్రీరాములు, గఫూర్ మరియు మున్సిపల్, రెవెన్యూ అధికారులు, పార్టీ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రపంచ రికార్డు సృష్టించిన నంద్యాల చిన్నారి కె. నాగ సారిక.

**☛కేవలం 28 సెకన్లలో 100 హిందీ పదాలు ఒప్పజెప్పి 'వరల్డ్‌వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో చోటు.**

**☛చిన్నారి కె. నాగ సారిక ను అభినందించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.**





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణం నూనెపల్లె హరిజనవాడ కు చెందిన ఒక సాధారణ కుటుంబానికి చెందిన చిన్నారి అంతర్జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా కీర్తి ప్రతిష్టలను ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పింది. పట్టణంలోని నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 3 వ తరగతి చదువుతున్న 8 సంవత్సరాల చిన్నారి కె. నాగ సారిక అరుదైన ప్రపంచ రికార్డును సొంతం చేసుకుంది. కేవలం 28 సెకన్ల వ్యవధిలోనే 100 హిందీ పదాలను అనర్గళంగా, స్పష్టమైన ఉచ్చారణతో అప్పగించి ఈ ఘనత సాధించింది. ఈ అద్భుతమైన ప్రతిభకు గుర్తింపుగా ప్రఖ్యాత వరల్డ్‌వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ నాగ సారికను వరల్డ్ రికార్డ్ హోల్డర్ గా ప్రకటిస్తూ అధికారిక ధృవీకరణ పత్రం మరియు బంగారు పతకాన్ని అందజేసింది. 7 నుండి 9 సంవత్సరాల వయస్సు గల పిల్లల విభాగంలో అత్యంత వేగంగా 100 హిందీ పదాలను ఉచ్చరించిన చిన్నారిగా ఆమె ఈ గ్లోబల్ రికార్డును తన పేరిట లిఖించుకుంది. చిన్నారి కె. నాగ సారిక సాధించిన అంతర్జాతీయ గుర్తింపు పై రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మరియు నంద్యాల నియోజకవర్గ శాసనసభ్యులు ఎన్ఎండి ఫరూక్ ప్రత్యేకంగా చిన్నారిని అభినందించారు . వార్డు పర్యటనలో భాగంగా చిన్నారి ప్రతిభను తెలుసుకున్న ఆయన, స్వయంగా పాపను అభినందించి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల పట్టణానికి చెందిన ఒక సాధారణ కుటుంబంలోని చిన్నారి నాగ సారిక, ఇంత చిన్న వయస్సులోనే అంతర్జాతీయ స్థాయిలో 'వరల్డ్‌వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో స్థానం సంపాదించడం మన నంద్యాల జిల్లాకే కాకుండా, మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే ఎంతో గర్వకారణం అన్నారు . కేవలం 28 సెకన్లలో 100 హిందీ పదాలను స్పష్టంగా ఉచ్చరించడం సాధారణ విషయం కాదని, ఇది ఆ చిన్నారి అసాధారణ జ్ఞాపకశక్తికి మరియు పట్టుదలకు నిదర్శనం అన్నారు . పాపను ఇంత చక్కగా ప్రోత్సహించిన తల్లిదండ్రులకు మరియు ప్రత్యేక శిక్షణ ఇచ్చిన హిందీ ఉపాధ్యాయురాలికి నా అభినందనలు తెలిపారు . భవిష్యత్తులో ఈ చిన్నారి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి మరియు దేశ గర్వించదగ్గ స్థాయికి ఎదగడానికి మా ప్రభుత్వం తరఫున మరియు నా వ్యక్తిగతంగా అన్ని విధాలా పూర్తి మద్దతు, సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం మంత్రి ఫరూక్ చిన్నారికి మెడలో గోల్డ్ మెడల్ వేసి, సర్టిఫికెట్‌ను ఇచ్చి, పాపను ఆశీర్వదించారు. మంత్రి అభినందనలు తమకు ఎంతో సంతోషాన్ని, మరింత ఉత్సాహాన్ని ఇచ్చాయని చిన్నారి తండ్రి సుబ్బరాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

# కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లను సకాలంలో అప్‌డేట్ చేయాలి.

- జనగణన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి.
- ప్రజా సంతృప్తి స్థాయిని మరింత పెంచాలి.
- జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా.




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లా అభివృద్ధి సూచికలను మెరుగుపరచడంలో భాగంగా ప్రతి శాఖ తమకు సంబంధించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (కె ఎల్ పి ఎస్) వివరాలను సకాలంలో అప్‌లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్వో రాము నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల పనితీరును అంచనా వేసే కీలక సూచికలైన కే పీ ఎల్ ల వివరాలను ఈ నెల 5వ తేదీలోగా తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో జిల్లా మెరుగైన స్థానంలో ఉన్నప్పటికీ, ఆర్థికాభివృద్ధి సూచికల్లో మరింత పురోగతి సాధించేందుకు వ్యవసాయ, పరిశ్రమలు, పశుసంవర్ధక శాఖలు పూర్తి స్థాయిలో వివరాలు నమోదు చేయాలని సూచించారు. సంబంధిత వివరాలను జిల్లా స్థాయి అధికారులు స్వయంగా పరిశీలించి అప్‌లోడ్ చేయాలని, క్రింది స్థాయి సిబ్బందిపై పూర్తిగా ఆధారపడకూడదని స్పష్టం చేశారు. జనగణన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి జనగణన పనులను ప్రత్యేక డ్రైవ్ ద్వారా వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న 2026 జనగణన గణాంకాల ప్రకారం, 2011 జనాభా లెక్కలతో పోలిస్తే జిల్లాలోని 215 గ్రామాల్లో తక్కువ జనాభా నమోదైనట్లు వెల్లడించారు. ముఖ్యంగా దొర్నిపాడు, ఉయ్యాలవాడ, గోస్పాడు, బండి ఆత్మకూరు, పగిద్యాల, నందికొట్కూరు, మిడ్తూరు, జూపాడుబంగ్లా, బేతంచర్ల, పాణ్యం, డోన్, సంజామల, కోవెలకుంట్ల, రుద్రవరం మండలాలతో పాటు బనగానపల్లె మండలంలో కూడా జనాభా నమోదు శాతం తక్కువగా ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ అంశంపై పునఃపరిశీలన చేపట్టేందుకు ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్లు వెల్లడించారు.

### ప్రజా సంతృప్తి స్థాయిని పెంచాలి

ప్రభుత్వం అందిస్తున్న సేవల పట్ల ప్రజల్లో మరింత సానుకూల దృక్పథం ఏర్పడేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గతంలో 71.20 శాతంగా ఉన్న జిల్లా పాజిటివ్ పర్సెప్షన్... ప్రస్తుతం 69.52 శాతానికి తగ్గిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తక్కువ పురోగతి నమోదు చేసిన శాఖలు, మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమీక్షలు నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

### బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "బడి పిలుస్తోంది" కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని మరింత పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం 89 శాతం పురోగతి నమోదైందని, దానిని 90 శాతానికి పైగా తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు సుమారు 8 వేల మంది చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు కాగా, ఇంకా మిగిలిన వెయ్యి మంది చిన్నారులను కూడా కేంద్రాల్లో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

### మన మిత్ర సేవలను ప్రజలకు చేరువ చేయాలి

ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభంగా అందించాలనే లక్ష్యంతో "మన మిత్ర" వాట్సాప్ గవర్నెన్స్ సేవలను అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం ఈ వేదిక ద్వారా 1,058 రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. సచివాలయాలకు వచ్చే ప్రజలకు తమ మొబైల్ ఫోన్ ద్వారానే ప్రభుత్వ సేవలను పొందే విధంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

# వైసీపీ ధర్నాలు కేవలం రాజకీయ నిరుద్యోగంతో చేస్తున్న డ్రామాలు : మంత్రి ఎన్ఎండి ఫరూక్.

- ఐదేళ్ల పాలనలో నిరుద్యోగులను నట్టేట ముంచి, ఇప్పుడు బురదజల్లడం సిగ్గుచేటు.
- మెరిట్ లిస్టులు పబ్లిక్ డొమైన్‌లో ఉన్నాయి.. కుట్రలు ఆపకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు.




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) నాయకులు చేపట్టిన ధర్నా పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనదని, కేవలం ఉనికి కోసమే వారు డ్రామాలు ఆడుతున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. సోమవారం నాడు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు . ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో నిరుద్యోగులను నట్టేట ముంచిన వైసీపీ నాయకులకు, ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై బురదజల్లే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. ఐదేళ్లలో ఒక్క మెగా డీఎస్సీ కూడా ఇవ్వకుండా, ఏటా 'జాబ్ క్యాలెండర్' పేరుతో నిరుద్యోగులను ఘోరంగా మోసం చేసిన చరిత్ర వైసీపీదన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎంతో పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు చేపడుతుంటే ఓర్వలేకనే వైసీపీ నేతలు కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. నియామకాలకు సంబంధించిన మెరిట్ లిస్టులు అన్నీ పబ్లిక్ డొమైన్‌లో స్పష్టంగా అందుబాటులో ఉన్నప్పుడు, ఇంకా ఈ అనవసర రాద్ధాంతం ఎందుకని ఆయన ప్రశ్నించారు. నిత్యం కోర్టుల చుట్టూ, కేసుల చుట్టూ తిరిగే వైసీపీ నేతలు సిబిఐ గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థల గురించి మాట్లాడే ముందు, తమ పార్టీ నేతలపై ఉన్న అవినీతి కేసుల సంగతి ఏంటో చూసుకోవాలని హితవు పలికారు. నంద్యాల యువత చాలా చైతన్యవంతమైనదని . వైసీపీ ఆడుతున్న రాజకీయ డ్రామాలను ఇక్కడి యువత గమనిస్తున్నారన్నారు . రాజకీయ నిరుద్యోగం తట్టుకోలేక చేస్తున్న ఈ గొడవలను ఇప్పటికైనా ఆపకపోతే, రాబోయే రోజుల్లో ప్రజలే మీకు తగిన బుద్ధి చెబుతారని మంత్రి ఫరూక్ అన్నారు .

# మహానందిలో భక్తులకు తప్పని ట్రాఫిక్ కష్టాలు

### దేవస్థానం అధికారుల పర్యవేక్షణ లోపమా..!





మహానంది, పల్లె వెలుగు మహానంది క్షేత్రంలో భక్తులకు ట్రాఫిక్ కష్టాలు తీరడం లేదు. సోమవారం శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనార్థం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ మాడవీధులు, మరుగుదొడ్ల వద్ద వాహనాలు ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేయడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భక్తులకు ఎండ తగలకుండా,కాళ్లు కాలకుండా చలువ పందిళ్లు, మ్యాట్లు ఏర్పాటు చేశారు. అయితే దక్షిణం ద్వారం వద్ద ద్విచక్ర వాహనాలు చలువ పందిళ్ళ కింద నిలుపుదల చేయడంతో భక్తులు రాకపోకలు సాగించాలంటే ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. దీంతో అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందని భక్తులు విమర్శిస్తున్నారు. అధికారులు ఉదయం 6:30 నుండి స్నానానికి, దర్శనానికి రూ.50 టికెట్ తీసుకోవాలని చెప్పే శ్రద్ధ భక్తుల వసతులపై చూపడం లేదన్నారు. వేసవి సెలవులు కావడంతో నిత్యం రెండు తెలుగు రాష్ట్రాలను నుంచే కాక పలు రాష్ట్రానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో స్వామి అమ్మవార్ల దర్శనానికి వస్తుంటారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు.

# బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు రూ.22 లక్షల డా. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా లెటర్ ఆఫ్ క్రెడిట్.

### జిల్లా కలెక్టర్ చొరవతో సాకారమైన వైద్య సహాయం



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. చాగలమర్రి మండలానికి చెందిన లక్ష్మి ధన్సిక అనే చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు అవసరమైన బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ (స్టెమ్ సెల్ థెరపీ) చికిత్సకు రాష్ట్ర ప్రభుత్వం డా. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్, సీఈఓ ద్వారా లెటర్ ఆఫ్ క్రెడిట్ మంజూరు చేయడం పట్ల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం పీజిఆర్ఎస్ హాలులో చిన్నారి చికిత్స కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రూ.22 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్ పత్రాన్ని కలెక్టర్ చిన్నారి తల్లిదండ్రులకు అందజేశారు. ఎచిన్నారి లక్ష్మి ధన్సికకు అత్యవసరంగా బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయాల్సి ఉండగా, ఇందుకు సుమారు రూ.30 లక్షల వరకు వ్యయం అవుతుందని, అంతటి భారీ ఖర్చును భరించే ఆర్థిక స్థోమత తమకు లేదని చిన్నారి తల్లిదండ్రులు గతంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ వినతిపై వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్, చిన్నారి ఆరోగ్య పరిస్థితి మరియు కుటుంబ ఆర్థిక పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించారు. కలెక్టర్ ప్రత్యేక చొరవ ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించి, చిన్నారి చికిత్స కోసం రూ.22 లక్షల వరకు డా. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా లెటర్ ఆఫ్ క్రెడిట్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి అందే ప్రతి వినతిని సానుకూల దృక్పథంతో పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. చిన్నారి ఆరోగ్యంగా కోలుకుని మంచి భవిష్యత్తుతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. అలాగే, శస్త్ర చికిత్సలో భాగంగా అవసరమయ్యే బోన్ మ్యారో కణాలను చిన్నారి తండ్రి నుంచి సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు తమ కూతురి ప్రాణాలను కాపాడేందుకు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి, తమ సమస్యను వెంటనే గుర్తించి సహకరించిన జిల్లా కలెక్టర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఈ సహాయం బాధిత కుటుంబానికి ఎంతో ఊరటనిచ్చిందని, ప్రజల సంక్షేమం పట్ల ప్రభుత్వ నిబద్ధతకు ఇది మరో నిదర్శనమని పేర్కొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో దగా డీఎస్సీపై వైఎస్సార్సీపీ యువతపోరు.

- నంద్యాలలో కదంతొక్కిన నిరుద్యోగ యువత..! కలెక్టరేట్‌ను ముట్టడించిన వైఎస్సార్సీపీ శ్రేణులు.
- కదంతొక్కిన నిరుద్యోగ యువత.

**● మెగా కాదు.. ఇది 'దగా' డీఎస్సీ. ● నిరుద్యోగుల జీవితాలతో కూటమి ప్రభుత్వం ఆటలాడుతోందంటూ వైఎస్సార్సీపీ నిప్పులు. ● స్పోర్ట్స్ కోటా, కటాఫ్ మార్కుల్లో భారీ గోల్‌మాల్. ● డీఎస్సీ అక్రమాలపై 'సీబీఐ' విచారణ జరపాల్సిందేనని డిమాండ్.. ● ట్విట్టర్, ఫేస్‌బుక్‌లు కాదు లోకేశ్.. కావాల్సింది నిరుద్యోగుల భవిష్యత్తు. ● విద్యాశాఖ మంత్రిపై వైసీపీ నేతల ధ్వజం.**








పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగుల ఆక్రందనలు మిన్నంటుతున్నాయి.. కష్టపడి, రాత్రింబగళ్లు చదివిన మెరిట్ అభ్యర్థుల జీవితాలు కూటమి ప్రభుత్వ నిర్వాకంతో నట్టేట మునిగాయి. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటున్న 'మెగా డీఎస్సీ' కాస్తా.. అక్రమాలు, అవకతవకలతో 'దగా డీఎస్సీ'గా మారిందంటూ రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువత రోడ్లపైకి వచ్చింది. సోమవారం నంద్యాల వేదికగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'యువతపోరు' హోరెత్తింది. నూనెపల్లి సర్కిల్ నుండి కలెక్టరేట్ వరకు నిరుద్యోగులు కదంతొక్కారు. తమకు జరిగిన అన్యాయంపై, డీఎస్సీలో జరిగిన భారీ కుంభకోణంపై సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ఉరుములా గర్జించారు..! కూటమి ప్రభుత్వంలో... దగా..! అవును, నమ్మి ఓట్లేస్తే నిరుద్యోగుల గొంతు కోశారంటూ అభ్యర్థులు కన్నీరుమున్నీరవుతున్నారు. డీఎస్సీ అభ్యర్థుల ఎంపికలో భారీగా అవకతవకలు, అక్రమాలు జరిగాయంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిరసనల సైరన్ మోగించింది. నంద్యాల నూనెపల్లి సర్కిల్ సాక్షిగా నిరుద్యోగ యువత ఆగ్రహం కట్టలు తెంచుకుంది. జిల్లా కలెక్టరేట్ వైపు వేలాదిగా తరలివచ్చిన నిరుద్యోగుల అడుగులు.. కూటమి ప్రభుత్వ గుండెల్లో రైళ్లు పరిగెత్తించాయి. వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి, సీఈసీ మెంబర్ పీపీ నాగిరెడ్డి, ఎమ్మెల్సీఇస్సాక్ బాషా, మాజీ ఎమ్మెల్యేలు శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, కాటసాని రామిరెడ్డి, గంగులబిజేంద్రనాథ్ రెడ్డి, స్టేట్ యూత్ వింగ్ జనరల్ సెక్రెటరీ కాటసాని ఓబుల్ రెడ్డి, జిల్లా యువజ విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వరరెడ్డి నేతృత్వంలో కలెక్టరేట్ దద్దరిల్లిపోయింది. డీఎస్సీ అక్రమాలపై తక్షణమే 'సీబీఐ విచారణ' జరిపించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వైసీపీ నేతలు మాట్లాడుతూ..కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నాలో వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వంపై సింహస్వప్నమై గర్జించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు నిరుద్యోగుల బాధలు పట్టడం లేదని, ఆయనకు కేవలం సోషల్ మీడియా, ట్విట్టర్, ఫేస్‌బుక్‌లపై ఉన్న శ్రద్ధ.. యువత భవిష్యత్తుపై లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ట్విట్టర్, ఫేస్‌బుక్‌లు కాదు నిరుద్యోగుల భవిష్యత్తు ముఖ్యం..!" "దమ్ముంటే.. ధైర్యముంటే.. స్పోర్ట్స్ కోటా మెరిట్ లిస్ట్‌ను బహిరంగపరచండని మంత్రి లోకేశ్ ను డిమాండ్ చేశారు. స్పోర్ట్స్ కోటాలో, ఓపెన్ కేటగిరీ కటాఫ్ మార్కుల వెల్లడిలో దారుణంగా గోల్‌మాల్ చేశారని.. అర్హులైన, రాత్రింబగళ్లు కష్టపడిన మెరిట్ విద్యార్థులను నట్టేట ముంచారని మండిపడ్డారు. పారదర్శకత ఉంటే.. దమ్ముంటే ఆ స్పోర్ట్స్ కేటగిరీ లిస్ట్ ను ఎందుకు దాస్తున్నారని, ఎందుకు బహిర్గతం చేయడం లేదని నిలదీశారు. గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో లక్షలాది సచివాలయ ఉద్యోగాల ప్రక్రియను ఎటువంటి అవినీతి లేకుండా, అత్యంత పారదర్శకంగా నిర్వహించిన విషయాన్ని ఈ సందర్భంగా నేతలు గుర్తు చేశారు. కానీ నేడు, కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతోందని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు అన్యాయం జరిగితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, అభ్యర్థుల పక్షాన ఉండి చివరి శ్వాస వరకు పోరాటం చేస్తామని వైసీపీ శ్రేణులు స్పష్టం చేశాయి. మరి ఇప్పటికైనా ఈ కూటమి ప్రభుత్వం కళ్లు తెరుస్తుందా? నిరుద్యోగులకు న్యాయం చేస్తుందా? లేక సోషల్ మీడియా ముసుగులోనే కాలం వెళ్లదీస్తుందా అనేది చూడాలి. కార్యక్రమలో నంద్యాల అసెంబ్లీ పరిశీలకుడు సూర్యనారాయణ రెడ్డి, గంగిశెట్టి శ్రీధర్, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, జిల్లా యువజ విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వరరెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రటరీ డా. శశికళ రెడ్డి, కల్లూరి రామ లింగా రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, జిల్లా కార్యవర్గసభ్యులు,వైసీపీ నంద్యాల జిల్లా లీగల్ సెల్ సభ్యులు, విద్యార్థి విభాగం నాయకులు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## రైతులు, కౌలు రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



ప్యాపిలి. జూన్ 01 . (పల్లె వెలుగు ):ఖరీఫ్ సీజన్‌లో రైతులు, కౌలు రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రైతు సంఘం (సిపిఐ) నాయకులు డిమాండ్ చేశారు.ప్యాపిలి తాసిల్దార్ భారతికి రైతు సంఘం, సిపిఐ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజు, సిపిఐ మండల కార్యదర్శి మహేష్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో జూన్ 1వ తేదీ నుండి ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నప్పటికీ, రైతాంగానికి అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (సిపిఐ) తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేసింది. ఇప్పటివరకు ఖరీఫ్ ప్రణాళిక, విత్తన ప్రణాళిక, రుణ ప్రణాళికలపై స్పష్టత లేకపోవడం రైతాంగాన్ని తీవ్ర అనిశ్చితిలోకి నెట్టిందని పేర్కొంది.సాగునీటి విడుదల తేదీలను ప్రకటించినప్పటికీ, కాలువల్లో పూడిక, తూటికాడ, గుర్రపుడెక్క పేరుకుపోవడం, గేట్లు తుప్పుపట్టి పనికిరాకపోవడం, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు మరమ్మతులకు నోచుకోకపోవడం వల్ల సాగునీటి సరఫరాపై రైతుల్లో ఆందోళన నెలకొంది. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు ఉండే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నా ప్రభుత్వం ఎలాంటి ముందస్తు చర్యలు చేపట్టకపోవడం బాధాకరమని విమర్శించింది.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే క్రింది డిమాండ్లను అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (సిపిఐ) డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి వెంకటెష్ పాల్గొన్న రైతులు సంజన్న రమేష్, కంబగిరి, రాము తదితరులు పాల్గొన్నారు.

## 400 పిజిఆర్ఎస్ అర్జిదారులకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం పంపిణీ.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ గౌరవ జిల్లా కలెక్టర్ సూచన మేరకు ప్రతి సోమవారం లాగానే పి జి ఆర్ ఎస్ అర్జీదారులకు దాదాపు 400 మందికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఓంకారం కాశి నాయన అన్నసత్రం వారి సహకారంతో అన్న ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది. ప్లాస్టిక్ రహిత నంద్యాల పట్టణంగా తీర్చిదిద్దాలని ఈ కార్యక్రమంలో అన్న ప్రసాదం తినే అర్జదారులకు నంద్యాల మున్సిపల్ వారు పంపిణీ చేసిన స్టీల్ ప్లేట్లలో ఆహారం పంపిణీ చేశారు.

## ప్రతి ఒక్కరూ ప్రధమ చికిత్స పై అవగాహన పెంచుకోవాలి

### -రెడ్ క్రాస్ జిల్లా కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ అరుణకుమారి






నంద్యాల రూరల్. జూన్ 01 . (పల్లె వెలుగు ):నంద్యాల రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్లో జరుగుతున్న సీనియర్ ప్రొఫెషనల్ ప్రథమ చికిత్స శిక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం రెడ్ క్రాస్ జిల్లా కమిటీ మెంబర్ , రెడ్ క్రాస్ ఫస్ట్ ఎయిడ్ ఎగ్జామినర్ డాక్టర్ అరుణకుమారి హాజరై రక్తస్రావం, ఎముక విరగడం,గాయం, పాము కాటు,కుక్క కాటు, ఊపిరాడకపోవడం, వడదెబ్బ పవిత్ర అంశాలపై శిక్షణ ఇచ్చారు .ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రధమ చికిత్స పై అవగాహన కలిగి ఉండాలని రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఆసక్తి కలిగిన వారికి ఉచితంగా బేసిక్ ఫస్ట్ ఎయిడ్ సిపిఆర్ పై శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

## మాదకద్రవ్యాల సమాచారమిద్దాం.

**పారిశుద్ధ్య కార్మికులకు కమిషనర్ చల్లా సూచన**




కర్నూలు పల్లె వెలుగు :- మాదకద్రవ్యాల బారిన పడకుండా యువతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా వ్యవహరించి, ఈగల్ (ఎలైట్ యాంటీ-నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్)కు సహకారం అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో రాత్రింబవళ్లు ప్రజల మధ్య విధులు నిర్వహించే పారిశుద్ధ్య కార్మికులు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం, సరఫరా లేదా రవాణా జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే ఈగల్ టోల్‌ఫ్రీ నంబర్ 1972కు సమాచారం అందించాలని సూచించారు. సోమవారం 5వ శానిటేషన్ డివిజన్ కార్యాలయం వద్ద ఈగల్ టీం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై పారిశుద్ధ్య కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజాన్ని ఈ ముప్పు నుంచి కాపాడేందుకు ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. అనుమానాస్పద కార్యకలాపాలు, మాదకద్రవ్యాల విక్రయాలు లేదా వినియోగంపై సమాచారం అందించడం ద్వారా నేరాల నియంత్రణకు తోడ్పడవచ్చన్నారు. పారిశుద్ధ్య కార్మికులు నగరంలోని ప్రతి ప్రాంతంలో తిరుగుతూ విధులు నిర్వహిస్తుండటంతో, వారి సహకారం మాదకద్రవ్యాల నిర్మూలనలో కీలకంగా ఉంటుందని తెలిపారు. అనంతరం ఈగల్ బృందం సభ్యులు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలు, యువతపై వాటి ప్రభావం, అనుమానాస్పద కార్యకలాపాలను ఎలా గుర్తించాలి, సమాచారం ఎలా అందించాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఈగల్ ఎస్ఐ సుజన్, టీం సభ్యులు ఎలిషా, మాసుంవలి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ అనిల్, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవింగ్ నియంత్రించేందుకు నంద్యాల జిల్లా పోలీసుల విస్తృత తనిఖీలు.

- **స్కూళ్లు, కాలేజీల్లో ముందస్తు అవగాహన కార్యక్రమాలు.**
- **2026 జనవరి నుండి మే నెల వరకు నిబంధనలు ఉల్లంఘించిన 312 మంది మైనర్ల గుర్తింపు.**
- **15.70,920/-రూపాయల జరిమాన విధింపు.**
- **పిల్లల భవిష్యత్తును ప్రమాదంలో పడేయొద్దు -- తల్లిదండ్రులకు జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ హెచ్చరిక.**

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లాలో రహదారి ప్రమాదాల నియంత్రణే ధ్యేయంగా, మైనర్ డ్రైవింగ్ నివారణకు జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో అమాయక ప్రాణాలు బలికాకుండా చూసేందుకు, ముందస్తుగా జిల్లావ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలు మరియు ముఖ్యమైన కూడళ్లలో విద్యార్థులకు, యువతకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఎస్పీ పేర్కొన్నారు. మైనర్ డ్రైవింగ్ వల్ల జరిగే నష్టాలు, చట్టపరమైన చర్యల గురించి ముందుగానే ప్రజల్లో చైతన్యం తెచ్చామని ఆయన వివరించారు.

**2026 జనవరి నుండి మే 31 వరకు మైనర్ డ్రైవింగ్ పై**




**చర్యల వివరాలు....**

జిల్లావ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో స్కూల్లు, కళాశాలలో మరియు ముఖ్యమైన ప్రాంతాల్లో ?అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై పోలీసులు కఠినంగా వ్యవహరించారు. జిల్లావ్యాప్తంగా నిర్వహించిన వివిధ స్పెషల్ డ్రైవ్‌లు, విజిబుల్ పోలీసింగ్ మరియు సాధారణ తనిఖీలలో 312 మైనర్ డ్రైవర్లను గుర్తించి సుమారు15,70,920/- (పదిహేను లక్షల డెబ్బై వేల తొమ్మిది వందల ఇరవై రూపాయలు) జరిమాన విధించడంతో పాటు పట్టుబడిన 312 మంది మైనర్లతో పాటు వారి తల్లిదండ్రులను పిలిపించి జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించింది. మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని, ఇది వారి ప్రాణాలకే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పని స్పష్టం చేశారు. మైనర్ డ్రైవింగ్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రోత్సహించరాదని తల్లిదండ్రులకు గట్టిగా కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.

**జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ విజ్ఞప్తి**

“మైనర్లకు వాహనాలు ఇచ్చి వారి ప్రాణాలను, భవిష్యత్తును ప్రమాదంలో పడేయకండి. చట్టాన్ని ఉల్లంఘిస్తే జరిమానాలతో పాటు కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవు. నంద్యాల జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా మార్చేందుకు ప్రజలందరూ, ముఖ్యంగా తల్లిదండ్రులు పోలీసు శాఖకు సహకరించాలి.”

?రాబోయే రోజుల్లో కూడా మైనర్ డ్రైవింగ్‌పై తనిఖీలు మరింత తీవ్రతరం చేస్తామని ఎస్పీ హెచ్చరించారు.

## యోగాంధ్ర కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి.

- **అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి.**
- **జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి:-**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా, సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం యోగాంధ్ర కార్యక్రమాల నిర్వహణపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్వో రామునాయక్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణ, శారీరక–మానసిక శ్రేయస్సు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగాభ్యాసానికి ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమం ద్వారా ప్రజల్లో యోగా పట్ల అవగాహన పెంపొందించి, ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చే లక్ష్యంతో విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జూన్ 7 నుంచి 21 వరకు జిల్లావ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జూన్ 11న శ్రీశైలం మహాక్షేత్రంలో, జూన్ 12న మహానంది దేవస్థాన ప్రాంగణంలో ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే జూన్ 13న జిల్లాలోని యోగా అసోసియేషన్ సభ్యులతో ప్రత్యేక యోగా సాధన కార్యక్రమం చేపట్టనున్నట్లు వెల్లడించారు. గతంలో జాతీయ యోగ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లాలో 532 మంది మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ అందించినట్లు తెలిపారు. ఆ మాస్టర్ ట్రైనర్ల ద్వారా సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇవ్వగా, వారు ప్రజలకు యోగా శిక్షణ అందిస్తున్నారని చెప్పారు. ఈ ఏడాది కూడా మరింత విస్తృత స్థాయిలో ట్రైనర్లను గుర్తించి శిక్షణ ఇవ్వడంతో పాటు, ప్రజలను పెద్ద ఎత్తున యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల విజయవంతానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. గత ఏడాది నెల రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఈసారి జూన్ 7 నుంచి జూన్ 21 వరకు 15 రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామం, వార్డులో యోగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి, శిక్షణ పొందిన సచివాలయ ఉద్యోగులు, పీఈటీలు, ప్రైవేట్ ట్రైనర్ల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. శిక్షణ అనంతరం వారు మాస్టర్ ట్రైనర్లుగా వ్యవహరించి ప్రజలకు యోగా నేర్పించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి శాఖ ప్రజలను సమీకరించి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆదేశించారు. నిర్వహించే ప్రతి కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు, వివరాలను సచివాలయ లాగిన్ ద్వారా ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని సూచించారు. యోగాభ్యాసం నిర్వహించే ప్రదేశాలను ముందుగానే గుర్తించి వాటిని ఆన్‌లైన్ మ్యాపింగ్ చేయాలని, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంఈవోలు తదితర అధికారులు తమకు కేటాయించిన లక్ష్యాలను సాధించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రధాన వేడుకలను ఘనంగా నిర్వహించి, ప్రజల భాగస్వామ్యాన్ని గణనీయంగా పెంచేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## నేటి నుండి హజ్ యాత్రికుల రాక ప్రారంభం

- యాత్ర ముగించుకుని వస్తున్న హాజీలకు స్వాగతం
- విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుండి వెళ్లిన యాత్రికులు తిరిగి రాక
- రోజుకు111 మంది ప్రకారం మూడు రోజుల్లో 333 మంది యాత్రికులు తిరిగి రాక
- రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక స్వాగత ఏర్పాట్లు
- మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి



అమరావతి, జూన్ 01. పల్లె వెలుగు:విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం ద్వారా పవిత్ర మక్కా హజ్ యాత్రకు వెళ్లిన యాత్రికులు విజయవంతంగా యాత్ర ముగించుకొని తిరిగి వస్తున్నట్లు మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు.గన్నవరం విమానాశ్రయం నుంచి రెండు దశల్లో వెళ్లిన 333 మంది ప్రయాణికులు తిరిగి వస్తున్నారని సోమవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి పేర్కొన్నారు. పవిత్ర మక్కా హజ్ యాత్ర -2026 కోసం ఆంధ్రప్రదేశ్ నుండి దాదాపు 2000 మంది యాత్రికులు బయలుదేరి వెళ్లిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. విజయవంతంగా యాత్రను ముగించుకున్న హాజీల రాక ప్రారంభమైనట్లు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ నుండి మొదటి దశలో ఏప్రిల్ 18,19 ?తేదీలలో విజయవాడ నుండి బయల్దేరిన 333 హజ్ యాత్రికులను ఎటువంటి ఇబ్బంది లేకుండా తిరిగి తీసుకురావడానికి మూడు ప్రత్యేక విమానాలలో వసతి కల్పించిన్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.సౌదీ అరేబియాలోని జెడ్డా నుండి విజయవాడకు వచ్చే యాత్రికులందరూ సురక్షితంగా, ప్రశాంతంగా తిరిగి రావడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఈ ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. మంగళ, బుధ, గురు వారం లలో ?విజయవాడ గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి యాత్ర ముగించుకుని వస్తున్న హాజీ లు ప్రత్యేక విమానాల్లో చేరుకుంటారని తెలిపారు.రోజుకు 111 మంది చొప్పున మూడు రోజుల్లో, మూడు ప్రత్యేక విమానాల ద్వారా హాజీలు గన్నవరంకు చేరుకుంటారని వెల్లడించారు.?2 వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 01:10 గంటలకు,?3వ తేదీ బుధవారం మధ్యాహ్నం 01:00 గంటలకు,?4వ తేది గురువారం రాత్రి 11:20 గంటలకు తిరుగు ప్రయాణికులతో వస్తున్న విమానాలు విజయవాడకు చేరుకుంటాయని తెలిపారు.హజ్ యాత్రికులకు విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికేందుకు, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులను ఆదేశించడం కూడా జరిగిందని మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఫరూక్ తెలిపారు. ?హజ్ యాత్రికుల కుటుంబ సభ్యులు, బంధువులు, ప్రజలు హాజీలు వస్తున్న ప్రత్యేక విమాన సమయాలను గమనించవలసిందిగా కోరుతున్నట్లు ఆయన తెలిపారు.విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి హజ్ యాత్రకు వెళ్లివచ్చిన ప్రతి ఒక్కరికి రూ. లక్ష చొప్పున కూటమి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. మైనారిటీల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధి తో పనిచేస్తుందని మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు.

# నేడు బండి ఆత్మకూరులో వేలం పాటలు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 1: బండి ఆత్మకూరు గ్రామపంచాయతీ కి సంబంధించి సంత మార్కెట్ బండ్లమెట్ట జంతు వధశాలల వేలంపాటలను మంగళవారం సాయంత్రం నిర్వహిస్తామని పంచాయతీ కార్యదర్శి అక్బర్ సోమవారం సాయంత్రం పేర్కొన్నారు. వేలంపాటలో పాల్గొనేవారు 5000 రూపాయల డిపాజిట్ ను చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని పేర్కొన్నారు. హెచ్చుపాట పాడిన వ్యక్తి మొత్తం సొమ్మును వెంటనే చెల్లించాలని తెలిపారు. అట్లు చెల్లించని పక్షంలో రెండవ పాటదారుడికి ఆ అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. 2026- 27 సంవత్సరానికి సంబంధించి ఈ వేలంపాటలు ఆత్మకూరు డిఎల్డిఓ అన్వరా బేగం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని, కార్యదర్శి అక్బర్ వివరించారు.

## నారాయణ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి.

**జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన డిఎస్ఎఫ్ నాయకులు.**



ఆదోని (పల్లె వెలుగు): ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు దినాల్లో టీచర్లతో పని చేపించిన ఆదోని నారాయణ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి.అనంతరం కర్నూలు జిల్లా కలెక్టర్ సిరి మేడం వినతి పత్రం ఇవ్వడం జరిగింది.డిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ రాష్ట్ర కార్యదర్శి బాలు మాట్లాడుతూ ఆదోని పట్టణంలో కార్పొరేట్ నారాయణ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ సెలవు దినాల్లో కూడా అడ్మిషన్లు పేరుతో క్యాంపెయిన్ టీచర్లతో పని చేయించుకోవడం అలాగే ఎలాంటి సర్టిఫికెట్స్ లేకుండా ఆధార్ కార్డ్స్ తో అడ్మిషన్లు చేయించుకుంటూ పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్,బూట్లు, మరియు అనేక రకాలుగా టెక్నో కోర్సులు మరియు ఒలంపియాడ్ పేర్లతో. విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి అధిక ఫీజులు ను దోపిడి చేస్తూ వసూలు చేస్తున్నారు. అలాగే రాష్ట్రంలో నారాయణ పాఠశాలలో ఎక్కడో ర్యాంకులు సాధిస్తే మా పాఠశాలకు ఇంత ర్యాంక్ వచ్చిందని ఆదోని పట్టణంలో నారాయణ పాఠశాల టీచర్లతో పాంప్లెట్లు పంచుతూ ప్రచారాలు చేస్తున్నటువంటి పరిస్థితి ఏర్పడింది. అలాగే ప్రభుత్వ నిబంధనలను లెక్కచేయకుండా ఫీజులు పట్టిక కూడా లేకుండా ర్యాంకుల పేరుతో ప్రచారం చేసుకుంటూ విద్య అంటే అంగట్లో సరుకుగా మార్చడం జరిగింది. విద్యహక్కు చట్టాన్ని నీరు కారుస్తున్నటువంటి నారాయణ పాఠశాలపై తక్షణమే ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ (డి ఎస్ ఎఫ్)విద్యార్థి సంఘంగా ఉన్నత విద్యాశాఖ అధికారులను కోరుతున్నాము.లేని ఎడల నారాయణ పాఠశాల ముందు విద్యాశాఖ కార్యాలయాలు ముందు దశల వారి కార్యక్రమాలకు సిద్ధమవుతాం అని, తెలియజేస్తున్నాము.

## మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు వైఫల్యం



మహానంది, పల్లె వెలుగు ఉపాధి హామీ పని ప్రదేశాల్లో కూలీలకు మౌలిక వసతులు కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ నాయక్ ఆరోపించారు. సోమవారం మహానంది మండలం బుక్కాపురం, పుట్టపల్లె గ్రామాల్లో ఉపాధి హామీ శ్రామికుల పని ప్రదేశాల దగ్గరికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో ఎండలు ఎక్కువ ఉన్నందుకు ఉపాధి శ్రామికులు వడదెబ్బతో మరణిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకి చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. నంద్యాల జిల్లాలో ఐదు మంది మరణించారని, ప్రభుత్వ అధికారులు వారి గురించి మాట్లాడడం లేదన్నారు. శ్రామికులు పనిచేసేటప్పుడు గాయాలైన కట్టు కట్టుకోవడానికి, బ్యాండేజ్ కూడా లేదని, పాములు కరిసిన వారికి మెరుగైన వైద్యం కోసం ప్రత్యేక నిధులు కేటాయించడంలో జిల్లా అధికారులు శ్రద్ధ చూపడం లేదన్నారు.కొలతలు ప్రకారంగా పని కల్పించి, ప్రభుత్వం ప్రకటించిన వేతనాలు అమలు చేయాలన్నారు.పని చేసిన శ్రామికులకు 15 రోజులకు ఒకసారి వేతనాలు, ప్లే స్లిప్పులు ఇవ్వాలని, 30 రోజులు పూర్తయిన కూలీలకు గడ్డపార, సలిక, పికాసి ఇవ్వాలని, వంద రోజులు పూర్తి అయిన కూలీలకి అదనంగా 25 రోజులు పని ఇవ్వాలన్నారు. ప్రతి పేస్ యాప్,రెండు పూటల ఫోటోలు రద్దు చేయాలని, మాస్టర్ విధానాన్ని అమలు చేసి , పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చందు, రవి, రవణమ్మ, చంద్రన్న, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు అదనపు ఎస్పీగా జె. బాబు ప్రసాద్ బాధ్యతల స్వీకరణ

**ఎస్పీ విక్రాంత్ పాటిల్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అడిషనల్ ఎస్పీ**




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు జిల్లా అదనపు ఎస్పీ (ఏఎస్పీ)గా పదోన్నతి పొందిన జె. బాబు ప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం కర్నూలు జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా పోలీస్ బాస్ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఎస్పీ వారికి పూలమొక్కను అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. డీఎస్పీ నుంచి అదనపు ఎస్పీగా ప్రమోషన్ ఇంతకుముందు వరకు కర్నూలు డీఎస్పీగా సమర్థవంతంగా విధులు నిర్వహించిన జె. బాబు ప్రసాద్ ఇటీవల ప్రభుత్వంచే అదనపు ఎస్పీగా పదోన్నతి (ప్రమోషన్) పొందారు. పదోన్నతి పొందిన అనంతరం ఆయన జిల్లా అదనపు ఎస్పీగా బాధ్యతలను చేపట్టారు.

ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందనలు బాధ్యతలు స్వీకరించిన అనంతరం తమ్మల్ని కలిసిన అడిషనల్ ఎస్పీ బాబు ప్రసాద్‌ను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... "బాబు ప్రసాద్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నాను. పోలీస్ శాఖలో ఆయన సేవలు మరింత సమర్థవంతంగా కొనసాగాలి." అని పేర్కొంటూ ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది నూతన ఏఎస్పీకి అభినందనలు తెలిపారు.

# నటకారంగాన్ని కాపాడుకుందాం కళమ్మ తల్లికి జీవం పొద్దాం..

**ఆదోనిలో ఘనంగా తెలుగు రంగస్థలం నాటక పోటీలు**





ఆదోని (పల్లె వెలుగు): కర్నూలు జిల్లా ఆదోని టీజీవి కళా కేంద్రంలో జాతీయస్థాయి తెలుగు రంగస్థలం నాటక పోటీలు ఘనంగా రెండు రోజులు పాటు జరిగాయని రెండు రాష్ట్రాల నుండి ఎంతోమంది రంగస్థల కళాకారులు, కళాభిమానులు, కళాపోషకులు పాల్గొన్నారని, లలితకళ సేవ సంస్థ అధ్యక్షులు డాక్టర్ జి నల్లారెడ్డి, కార్యదర్శి చిట్టిబాబు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో నల్లారెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు నుండి ఎన్నో నాటకాలు నేర్పి సమాజంలో నైతిక విలువలు పెంపొందించిన బండి గౌడ్, శివరాములు, నరసింహులు మహేష్, హానిమేషప్ప స్వామి, అడవిరాముడు, మొదలగువారు, సంగీత పరంగా ఎంతో సహకరించారని ఎంతోమంది కళాకారులను రప్పించారని వారి కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ పోటీల్లో రామాంజనేయ యుద్ధం, శ్రీకృష్ణతులాభారం, గయోపాఖ్యానం, సత్యహరిచంద్ర, మాయసభ దుర్యోధన,చింతామణి నాటకంలో బిల్వమంగలడు, భవాని శంకరుడు, చింతామణి రాధ,సిద్ధయ్య, పడకసీన్లు, ఇలా ఎన్నో పాత్రలు పేక్షకులను ఆకట్టుకున్నాయని, రంగస్థల కళాకారులందరిని వారి ప్రతిభను గుర్తించి శ్రీ లలిత కళా సేవా సంస్థ వారు శాలువా ప్రశంసా పత్రంతో ఘనంగా సత్కరించారు, కార్యదర్శి ములుగుందం చిట్టిబాబు మాట్లాడుతూ ముఖ్యంగా నాడు హరికథలు, బుర్రకథలు, తోలు బొమ్మలాటలు, ఇలాంటి నాటకాల ద్వారా సమాజంలో నైతిక విలువలు ఉండేవని ప్రస్తుత సినిమాలు, టివి సీరియల్స్, సెల్ ఫోన్ ప్రభావల వల్ల నైతిక విలువలు నశించి పోయాయని, సమాజంలో అన్నదమ్ముల ఐక్యత, భార్యాభర్తల అన్యోన్యత, తల్లి కూతుర్ల తండ్రి కొడుకుల అనురాగం, ఇలా ఎన్నో నైతిక విలువలు సమాజంలో ఒకప్పుడు ఉండేవని ఎవరికి వారే యమునా తీరే అనే రీతిలో నేటి సమాజం కొనసాగుతుందని మరల మంచి సమాజ నిర్మాణం జరగాలన్న ఇలాంటి నాటకాలను ప్రోత్సహించాల్సిన అవసరం బాధ్యత అటు ప్రభుత్వానికి ఇటు కళాకారులకు, కళాభిమానులకు,కళాపోషకులకు, ప్రజలకు ఎంతైనా ఉందని తెలిపారు,

ముఖ్యంగా ఇలాంటి నాటకాలు జరగాలన్న ప్రభుత్వం వారు కొంత ఆర్థిక సహాయాన్ని చేయాలని, కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పెన్షన్స్ సౌకర్యాలు కలిగించాలని, ఇళ్ల వసతి ఏర్పాటు చేయాలని కళాకారులు తెలియజేశారు, సంస్థ అధ్యక్ష కార్యదర్శులు నల్లారెడ్డి చిట్టిబాబులను కళాకారులు కళాభిమానులు కళాపోషకులు ఘనంగా సత్కరించారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు వరం.

**తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు.**





ఆదోని (పల్లె వెలుగు): ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో ఆదోని నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు పాల్గొన్న ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నెల ఒకటో తేదీనే ఇంటి వద్దకే పింఛన్లు అందజేస్తున్నారని ఉమాపతి నాయుడు తెలిపారు.సోమవారం అరెకల్ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలతో కలసి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసాము. ఎన్టీఆర్ భరోసాతో నిరుపేదలకు, నిరాశ్రయులకు ఆర్థిక భరోసా చేకూరుతుందన్నారు.ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాగానే పింఛను మూడు వేల నుండి నాలుగు వేలకు పెంపు చేయడం, పింఛన్లు ప్రతినెల మొదటి తారీకునే అందజేయడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీకి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. ఈ క్రమంలోనే చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎటువంటి ఆలస్యం లేకుండా పెన్షన్లను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయిస్తున్నట్లు స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో రంగస్వామి నాయుడు, హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ రామకృష్ణ, రంగన్న, జిందే శంకర్ మండల అధ్యక్షుడు శివప్ప, కర్నూల్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ వైస్ ప్రెసిడెంట్ రంగన్న, లక్ష్మన్న, బీమా, నాగరాజ్, సీనా తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు చట్టప్రకారం త్వరితగతిన న్యాయం చేస్తాం: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

- 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'కు పోటెత్తిన అర్జీలు... ఒకే రోజు 132 వినతులు స్వీకరణ
- సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల మోసాలు, భూవివాదాలు, బ్యాంక్ మోసంపై ఎస్పీకి మొరపెట్టుకున్న బాధితులు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలపై పోలీసులు త్వరితగతిన స్పందించి, విచారణ జరిపి బాధితులకు చట్టపరంగా న్యాయం చేయాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కర్నూల్ కొత్తపేటలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' (గ్రీవెన్స్ సెల్) కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల నుంచి ఎస్పీ గారు స్వయంగా వినతులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఈ రోజు రికార్డు స్థాయిలో మొత్తం 132 ఫిర్యాదులు వచ్చాయి. **'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'కు వచ్చిన కొన్ని ముఖ్యమైన ఫిర్యాదులు:** కర్నూలు మండలం జి. శింగవరానికి చెందిన నాగేశ్వరమ్మ ఫిర్యాదు చేస్తూ.. మొదటి భార్యకు ఇల్లు అగ్రిమెంట్ రాసిస్తామని హామీ ఇచ్చి, రెండో భార్య పేరు మీద ఇంటిని రిజిస్ట్రేషన్ చేయించి, ఆ ఇంటిపై రుణం తీసుకుని మొదటి భార్యకు, పిల్లలకు అన్యాయం చేశారని పేర్కొంది. నందవరం మండలం కనకవీడుకు చెందిన నాగన్న గౌడ్ ఫిర్యాదు చేస్తూ.. కోర్టు ఇంజెక్షన్ ఆర్డర్ ఉన్నప్పటికీ, తాము విత్తనం వేసిన పొలాన్ని కొందరు ట్రాక్టర్ తో దున్నించి అన్యాయం చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. చదువుకోవాలని మందలించడంతో కుమారుడు అదృశ్యం: కర్నూలు సంపత్ నగర్‌కు చెందిన సవీనా బేగం ఫిర్యాదు చేస్తూ.. తమిళనాడు తిరుచిరాపల్లిలోని ధనలక్ష్మి యూనివర్సిటీలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న తన కుమారుడు రెహాన్ ఇంటికి రాగా, బాగా చదువుకోవాలని మందలించినందుకు ఇల్లు వదిలి ఎక్కడికో వెళ్ళిపోయాడని, అతని ఆచూకీ కనిపెట్టాలని కోరింది.

**త్వరితగతిన విచారణకు ఎస్పీ ఆదేశం:**

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మాట్లాడుతూ.. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన ప్రతి ఫిర్యాదుపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు త్వరితగతిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. నిర్లక్ష్యం వహించకుండా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, సిఐలు శివశంకర్, రామయ్య నాయుడు, రామాంజులు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కుట్ర రాజకీయం బట్టబయలైంది,,

-ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి,



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 1 నంద్యాలలో వైఎస్సార్ విగ్రహం ధ్వంసం ఘటనతో వైసీపీ కుట్ర పూరిత రాజకీయం మరోసారి బట్టబయలైందని ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. సోమవారం ఆయన ప్రెస్ నోట్ విడుదల చేశారు అసలు నిజాలు బయటకు రాకముందే, కేవలం రాజకీయ లబ్ధి కోసం ఈ ఘటనను తెలుగుదేశం పార్టీపై నెట్టేసి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి వైసీపీ నేతలు ప్రయత్నించారని ఆయన విమర్శించారు. సిసిటివి (జజుఎ) ఫుటేజీ మరియు పోలీసుల ప్రాథమిక విచారణలో విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తి స్వయంగా వైసీపీ కార్యకర్త అని స్పష్టంగా తేలిందని ఆయన గుర్తు చేశారు. ఈ విషయం తెలిసినప్పటికీ, కూటమి ప్రభుత్వం మరియు టిడిపిపై బురదజల్లడానికి, సమాజంలో అశాంతి సృష్టించడానికి వైసీపీ నేతలు తప్పుడు ప్రచారానికి ఒడిగట్టారని ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాగైనా సానుభూతి పొందాలనే చౌకబారు డ్రామాలకు వైసీపీ తెరలేపిందని ధ్వజమెత్తారు. "ప్రజల ముందు పదే పదే బట్టబయలవుతున్నా, వైసీపీ ఇంకా కుట్ర రాజకీయాలను, అసత్య ప్రచారాలను వీడకపోవడం సిగ్గుచేటు" అని ఆయన అన్నారు ఆంధ్రప్రదేశ్ ప్రజలు వైసీపీ చేస్తున్న ఈ మోసపూరిత రాజకీయాలను నిశితంగా గమనిస్తున్నారని, ఇలాంటి రాజకీయ ప్రేరేపిత ఆరోపణలను ఇకపై ఎవరూ నమ్మరని జయనాగేశ్వర రెడ్డి స్పష్టం చేశారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎవరూ సోషల్ మీడియాలో వచ్చే ఇలాంటి తప్పుడు ప్రచారాలకు, రెచ్చగొట్టే చర్యలకు లోనుకాకుండా ప్రశాంతతను కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఐపీఎల్ గెలుపు ఉన్మాదం

## కర్నూలులో విధ్వంసం.. 18 మంది అరెస్ట్!

- రాజ్ విహార్ సెంటర్‌లో రెచ్చిపోయిన ఆర్‌సీబీ ఫ్యాన్స్.. బస్సుల అద్దాలు, ఆస్తులు ధ్వంసం
- నడిరోడ్డుపై నిందితుల ఊరేగింపు.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే ఉక్కుపాదమే: సీఐ శ్రీధర్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఐపీఎల్ క్రికెట్





ఫైనల్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టు విజయం సాధించిందనే ఆనందం కాస్తా కొందరిలో ఉన్మాదంగా మారింది. విజయోత్సవాల పేరుతో నడిరోడ్డుపై రెచ్చిపోయిన కొందరు ఆకతాయిలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులను ధ్వంసం చేస్తూ కర్నూలు నగరంలో భీభత్సం సృష్టించారు. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన పోలీసులు.. సీసీ కెమెరాల ఆధారంగా 18 మందిని గుర్తించి అరెస్ట్ చేశారు. వారిని స్టేషన్ నుండి కోర్టు వరకు నడిరోడ్డుపై నడిపించుకుంటూ తీసుకెళ్లడం నగరంలో తీవ్ర సంచలనంగా మారింది.

### విజయోత్సవం పేరిట వీరంగం!

ఐపీఎల్ ఫైనల్స్‌లో ఆర్‌సీబీ గెలవడంతో ఆదివారం రాత్రి కర్నూలు నగరంలోని ప్రముఖ కూడలి అయిన రాజ్ విహార్ సెంటర్ పరిసర ప్రాంతాల్లో అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు జరిపారు. అయితే, ఈ సంబరాలు కాస్తా హద్దులు మీరి విధ్వంసానికి దారితీశాయి. ఉన్మాదంతో ఊగిపోయిన కొందరు వ్యక్తులు అక్కడ వెళ్తున్న ఆర్టీసీ బస్సుల అద్దాలను పగలగొట్టడమే కాకుండా, పబ్లిక్ మరియు ప్రైవేట్ ఆస్తులను విచ్చలవిడిగా ధ్వంసం చేశారు. సాధారణ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ అరాచకం సృష్టించారు. "శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా సరే ఉపేక్షించే ప్రసక్తే లేదు. పండుగలు, వేడుకలు శాంతియుతంగా చేసుకోవాలి గానీ.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఆస్తులు ధ్వంసం చేస్తామంటే ఊరుకోం."

--- శ్రీధర్, టూ టౌన్ సీఐ

### సాంకేతిక ఆధారాలతో వేట..

ఈ అల్లర్లపై కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తీవ్రంగా పరిగణించారు. ఎస్పీ ఆదేశాల మేరకు టూ టౌన్ సీఐ శ్రీధర్ ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. రాజ్ విహార్ సెంటర్ పరిసరాల్లోని సీసీ కెమెరా ఫుటేజీలు, సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోలు, ఇతర సాంకేతిక ఆధారాలను జల్లెడ పట్టారు. పక్కా ఆధారాలతో ఈ విధ్వంసకాండలో పాల్గొన్న 18 మంది ఆకతాయిలను గుర్తించి బేడీలు వేశారు.

### నడిరోడ్డుపై కోర్టుకు.. గట్టి హెచ్చరిక!

అరెస్ట్ చేసిన 18 మంది నిందితులను కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి కోర్టు వరకు పోలీసులు నడిరోడ్డుపై నడిపించుకుంటూ తీసుకెళ్లారు. పబ్లిక్ ప్రాపర్టీని ధ్వంసం చేస్తే పరిణామాలు ఎంత తీవ్రంగా ఉంటాయో సమాజానికి చూపించేలా పోలీసులు ఈ చర్య తీసుకున్నారు. పబ్లిక్ ఆస్తులను, ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులను ధ్వంసం చేసే వారి పట్ల పోలీసులు ఉక్కుపాదం మోపుతారని, ఇలాంటి అరాచకాలకు పాల్పడితే కెరీర్ నాశనమవడం ఖాయమని ఈ సందర్భంగా పోలీసులు గట్టి హెచ్చరిక జారీ చేశారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా, వారికి రిమాండ్ విధించారు.

# డీఎస్సీ బాధితురాలు షేక్ హసీనాబీకి న్యాయం చేయాలి

**● డీఎస్సీ నియామకాలలో జరిగిన అవకతవకలపై సీబీఐ విచారణ జరిపించాలని ● జిల్లా కలెక్టర్ ఏ. సిరి కి వినతిపత్రం అందజేసిన ● కాటసాని శివ నరసింహారెడ్డి, బుట్టా ప్రతుల్**




ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 1 రాష్ట్రంలో నిర్వహించిన డీఎస్సీ నియామకాల ప్రక్రియలో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలు, అక్రమాలు మరియు అర్హులైన అభ్యర్థులకు జరుగుతున్న అన్యాయాలపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ డీఎస్సీ బాధితురాలు షేక్ హసీనాబీ గారు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహారెడ్డి మరియు బుట్టా ప్రతుల్ కలిసి కర్నూలు జిల్లా కలెక్టర్ ఏ. సిరి ని కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు.

***ఈ సందర్భంగా బాధితురాలు షేక్ హసీనాబీ మాట్లాడుతూ, డీఎస్సీ నియామకాలలో అర్హత సాధించి, అన్ని దశలను విజయవంతంగా పూర్తి చేసినప్పటికీ చివరి దశలో తనకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఉద్యోగం వచ్చినట్లు సమాచారం అందినా, అనంతరం ఎటువంటి స్పష్టమైన కారణం చెప్పకుండా తనకు నియామక పత్రం ఇవ్వలేదని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ఉద్యోగం కోసం కష్టపడి చదివిన తనలాంటి అభ్యర్థులకు ఇలాంటి పరిస్థితులు ఎదురుకావడం బాధాకరమని, తన కేసును నిష్పక్షపాతంగా విచారించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ని కోరారు***

అదే విధంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం తరపున కాటసాని శివ నరసింహారెడ్డి , బుట్టా ప్రతుల్ సమర్పించిన వినతిపత్రంలో డీఎస్సీ నియామకాలపై రాష్ట్రవ్యాప్తంగా వ్యక్తమవుతున్న అనుమానాలను ప్రస్తావించారు. లక్షలాది నిరుద్యోగ యువత జీవితాలకు సంబంధించిన ఈ కీలకమైన నియామక ప్రక్రియలో పారదర్శకత లోపించడం, మెరిట్ జాబితాలను పూర్తిస్థాయిలో బహిరంగపరచకపోవడం, ఎంపిక ప్రక్రియలో అనేక సందేహాలు నెలకొనడం వంటి అంశాలు నిరుద్యోగ యువతలో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.

అంతేకాకుండా ప్రశ్నాపత్రాల నిర్వహణ, అప్లోడ్ ప్రక్రియ, మెరిట్ ఎంపిక విధానం, ఫేక్ సర్టిఫికెట్ల వినియోగం, అర్హులైన అభ్యర్థులకు జరిగిన అన్యాయాలు, ఉద్యోగాల కేటాయింపులో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలపై స్వతంత్ర దర్యాప్తు అవసరమని వారు వివరించారు. ఈ వ్యవహారంలో నిజానిజాలు వెలుగులోకి రావాలంటే సీబీఐ లేదా ఇతర కేంద్ర దర్యాప్తు సంస్థలతో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.బి

డీఎస్సీ ప్రక్రియలో తప్పులు జరిగి ఉంటే వాటికి బాధ్యులైన అధికారులు, మధ్యవర్తులు మరియు సంబంధిత వ్యక్తులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అర్హత ఉన్న ప్రతి అభ్యర్థికి న్యాయం జరిగేలా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే డీఎస్సీ నియామకాలపై నెలకొన్న అనుమానాలను నివృత్తి చేసేందుకు ప్రభుత్వం పూర్తి వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు

కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగ యువత, విద్యార్థులతో కలిసి భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. "డీఎస్సీ బాధితులకు న్యాయం చేయాలి", "డీఎస్సీ అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలి", "నిరుద్యోగ యువత భవిష్యత్తుతో చెలగాటమాడవద్దు", "అవినీతికి పాల్పడిన వారిని శిక్షించాలి" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా యువజన విభాగ అధ్యక్షులు ఎద్దుల శివారెడ్డి కర్నూలు జిల్లా యువజన విభాగ కార్యదర్శి మధు , ఎమ్మిగనూరు నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు డి. నజీర్ అహ్మద్ , కోడుమూరు నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు ఎం.కే. వెంకటేష్ , పాణ్యం నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు దుర్గ , పత్తికొండ నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు అశోక్ కుమార్ రెడ్డి పాణ్యం నియోజకవర్గ పబ్లిసిటీ విభాగా అధ్యక్షులు సాయి ,ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బనవాసి బసిరెడ్డి పాల్గొని బాధితులకు సంఘీభావం ప్రకటించారు. డీఎస్సీ బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు, డీఎస్సీ నియామకాలలో జరిగిన ప్రతి అవకతవకపై నిజాలు వెలుగులోకి వచ్చే వరకు తమ పోరాటం ఆగదని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ నాయకులు స్పష్టం చేశారు.

# మరణం తర్వాతా మానవత్వం అవయవదానంతో

### ప్రాణదాతగా మారిన లిక్కీ ప్రభాస్ పాల్




ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 1 నంద్యాల జిల్లా నందికొట్కూరు కు చెందిన విద్య పోగుల లికీ ప్రభాస్ పాల్ (22 సంవత్సరాలు)ూ×ుఖ కడపలో కంప్యూటర్ సైన్స్ లో బిటెక్ పూర్తిచేసుకుని ఉద్యోగాన్వేషణలో చిత్తూరు జిల్లా బొమ్మ సముద్రం దగ్గర 26-05-2026 వ తేదీ జరిగిన బైక్ ప్రమాదంలో తలకు తీవ్రమైన గాయము అయినందున బ్రెయిన్ డెడ్ కావడము తో వేలూరు సిఎంసి హాస్పటల్లో అవయవ దానము చేయడం జరిగినది .వీరి తండ్రి విద్య పోగుల చంద్రపాల్ మంత్రాలయం మండలం మాలపల్లి లో పి ఎస్ హెచ్ ఎం గా పనిచేయుచున్నారు మరియు వీరి తల్లి సుమాల లలిత పెద్దకడబూరు మండలం బసల దొడ్డి గ్రామంలో పి ఎస్ హెచ్ఎం గా పనిచేయుచున్నారు. వీరు ఇరువురు ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు. వీరు గొప్ప మనసుతో కుమారుడు తమతో లేకపోయినా కుమారుని అవయవాలు( కళ్ళు, మూత్రపిండాలు, కాలేయము, గుండె నాళాలు) దానము చేయడం ద్వారా పదిమంది జీవితాలలో వెలుగులు నింపి అనేకమందికి స్ఫూర్తిదాయకంగా నిలిచారు.

**CPI మండల కార్యదర్శి రాజీవ్ మాట్లాడుతూ నా తమ్ముడు** ప్రమాదవశాత్తు రోడ్డు ప్రయాణంలో ప్రాణాలు కోల్పోయినప్పటికీ, ఆయన తీసుకున్న "అవయవదానం" అనే నిర్ణయం, ఒక కుటుంబంలో వెలుగును నింపింది. అవయవదానం అనేది ఒక వ్యక్తికి మరో జన్మను ఇవ్వడమే కాదు, పది మందిలో బ్రతికి ఉండటమే. ప్రాణాలనే కాకుండా, తను వెళ్ళిపోతూ ఇతరుల జీవితాల్లో ఆశలను మిగిల్చి వెళ్ళిన లిక్కీ ప్రభాస్ పాల్ గారు మనందరికీ ఒక ఆదర్శం. ఆయన పవిత్రమైన ఈ నిర్ణయం, సమాజంలో అవయవదానంపై మరింత అవగాహన పెంచాలని, ప్రాణదాతలుగా మారాలని స్ఫూర్తినిస్తోంది. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, ఈ గొప్ప నిర్ణయాన్ని తీసుకున్న ప్రభాస్ పాల్ గారికి తల్లి తండ్రులకు ప్రగడ సానుభూతి తెలియ చేస్తూ లీకి ప్రభాస్ పాల్ కు నివాళులర్పిస్తున్నాము. "మనం వెళ్ళిపోయేటప్పుడు ఏదీ తీసుకువెళ్ళలేం, కానీ ఇతరుల కోసం మనం ఇచ్చేది మాత్రం శాశ్వతంగా గుర్తుండిపోతుంది."

# ఇంటి వద్దకే పింఛన్ల పంపిణీ:చంద్రమౌళీశ్వర్ రెడ్డి



మహానంది, పల్లె వెలుగు ఇంటివద్దకే వచ్చి పింఛన్లు పంపిణీ చేస్తున్నామని తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి తెలిపారు. సోమవారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రజల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లు అందజేయడం వల్ల లబ్ధిదారుల ముఖాల్లో కనిపిస్తున్న ఆనందం ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పింఛన్ పంపిణీ చేసిన టిడిపి నాయకులు



నందవరం పల్లె వెలుగు జూన్ 1 నందవరం మండలం గంగవరం గ్రామంలో ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ చేసిన మండల కన్వీనర్ కాసిం వలి ,రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నారా లోకేష్ వారి సూచనల మేరకు ఎమ్మెల్యే డాక్టర్ బి వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నందవరం మండలం పెద్దకొత్తెలకి గ్రామపంచాయతీ గంగవరంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎస్ కాసిం వలి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గంగవరం గ్రామ కమిటీ అధ్యక్షులు శాంతిరాజు కృష్ణ బసప్ప మైనార్టీ నాయకులు నూర్ భాషా హనుమంత రెడ్డి పెద్దకొత్తెలకి సోమన్న పల్లె వెంకటప్ప తదితర నాయకులు పాల్గొన్నారు,

# హఠాత్తు మరణంపై దర్యాప్తు చేస్తున్న పోలీసులు



శంషాబాద్, పల్లె వెలుగు ప్రతినిధి: శంషాబాద్ మండల పరిధిలో ఓ వ్యక్తి అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన కత్తుల మైసయ్య (50) గత మూడు నెలలుగా పగడాల నరేష్ గౌడ్‌కు చెందిన కల్లు కాంపౌండ్‌లో కూలీగా పనిచేస్తున్నాడు. ఆ కల్లు కాంపౌండ్‌ను నరేష్ గౌడ్ తమ్ముడు హరికృష్ణ గౌడ్, తండ్రి లింగం గౌడ్ నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈ నెల 31వ తేదీన మధ్యాహ్నం 2 గంటల సమయంలో మైసయ్య పనికి వెళ్లాడు. అదే రోజు సాయంత్రం 7 గంటల సమయంలో అతని భార్య కల్లు కాంపౌండ్ వద్దకు వెళ్లి ఇంటికి ఎప్పుడు వస్తావని అడగగా, తాను తర్వాత వస్తానని చెప్పినట్లు తెలిసింది. అనంతరం రాత్రి 7.45 గంటల సమయంలో మైసయ్య కుమార్తె అరుణ జ్యోతి తన తండ్రిని హరికృష్ణ గౌడ్, లింగం గౌడ్ ఇద్దరూ బైక్‌పై తీసుకొచ్చి ఇంటి వద్ద పడుకోబెట్టి వెళ్లిపోయారని, ఎంత పిలిచినా స్పందించడం లేదని తన తల్లికి తెలిపింది. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే గ్రామంలోని ఆర్ఎంపీ వైద్యుడిని పిలిపించారు. ఆయన మైసయ్యను పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై మృతుడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి, మరణానికి గల కారణాలపై అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు శంషాబాద్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. నరేందర్ రెడ్డి తెలిపారు.

# పొగాకు రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది



మర్రిపాడు జూన్ 1పల్లె వెలుగు : పొగాకు రైతులు ఎదుర్కొంటున్న ధరల సమస్యలు, మార్కెటింగ్ ఇబ్బందుల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు.సోమవారం ఉదయం మర్రిపాడు మండలం డీసి పల్లి పొగాకు వేలం కేంద్రాన్ని స్థానిక రైతులతో కలిసి మంత్రి ఆనం సందర్శించారు. రైతుల సమస్యలను తెలుసుకున్నారు. పొగాకు రైతులందరూ తమ ఇబ్బందులను మంత్రికి కూలంకషంగా వివరించి, గిట్టుబాటు ధర కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ పొగాకు సాగులో ఒక సంవత్సరం మంచి దిగుబడి వస్తే, మరో సంవత్సరం వరదలు, కరువు, తెగుళ్ళు, వాతావరణ మార్పులు వంటి అనేక ప్రతికూల పరిస్థితులు ఎదురవుతుంటాయని మంత్రి పేర్కొన్నారు. అలాంటి సందర్భాల్లో రైతులకు ప్రభుత్వం అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తోందన్నారు.పొగాకు రైతుల సమస్యలను ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి, కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఇప్పటికే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లేఖ రాసినట్లు వెల్లడించారు. త్వరలో ఢిల్లీలో జరిగే సమావేశాల్లో పాల్గొని రైతుల సమస్యలను నేరుగా కేంద్ర ప్రభుత్వానికి వివరించనున్నట్లు చెప్పారు.పొగాకు కొనుగోళ్లలో రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని కంపెనీలను కోరుతామని తెలిపారు. చిన్న వ్యాపారులు కొనుగోలు చేసిన పొగాకును పెద్ద కంపెనీలు అధిక ధరలకు కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో ఆ లాభాల్లో రైతులకు కూడా ప్రయోజనం చేకూరేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు.గతంలో అమలు చేసిన క్రాప్ హాలిడే కారణంగా రాష్ట్రంలోని పొగాకు సాగు విస్తీర్ణం తగ్గిపోగా, ఇతర రాష్ట్రాలు ఆ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఉత్పత్తిని పెంచుకున్నాయని పేర్కొన్నారు. ఫలితంగా పొగాకు ఉత్పత్తి కోటాల పంపిణీలో రాష్ట్రానికి నష్టం జరిగిందని వివరించారు. ఈ అంశాన్ని కూడా కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.పొగాకు బోర్డు అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి రైతుల సమస్యలపై చర్చిస్తామని తెలిపారు. పొగాకు నిల్వ, మార్కెటింగ్, ధరల స్థిరీకరణ అంశాలపై సమగ్ర నివేదిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తామని వెల్లడించారు.రైతులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం తరపున అన్ని విధాల కృషి చేసి మంచి ధర కల్పించి రైతులు నష్టపోకుండా ఆదుకుంటామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పొగాకు రైతు సంఘాల ప్రతినిధులు, రైతులు, వేలం కేంద్ర నిర్వహణ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.